17 వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురం శ్రీ సత్యసాయి
గురువారం | 20 జూన్ 2024 | పేజీలు 11



# కమలానగర్‌లో "కార్పొరేటర్"

- ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి
- నిఘా దర్యాప్తు చేస్తే గోవిందా గోవిందా!!

"అనంతపురం నగరపాలక సంస్థ పరిధిలోని కమలానగర్ కార్యాలయంలో ఏ రికార్డు ప్రకారం చూసుకున్నా పక్కా రెసిడెన్షియల్ ప్రాంతం. ఆ మేరకే నగరపాలక ప్లానింగ్ విభాగంలో అనుమతులు మంజూరు చేస్తారు."

అనధికారిక భవన యాజమానులతో భారీగా వసూళ్లు

రెసిడెన్షియల్ ప్రాంతంలో కమర్షియల్‌కు ప్రోత్సాహం




సుభాష్ రోడ్డు అనంతపురం క్లబ్ ఎదురుగా నివాసానికి అనుమతి తీసుకుని కమర్షియల్ గా ఇలా.... రూ. లక్షల్లో ముడుపులు

మిగతా 3లో

తమను తమ కుటుంబాన్ని అక్రమ కేసులతో ఇబ్బంది పెట్టి నష్టపోయేలా చేసిన అధికారులను, గత పాలకులను ఎవరినీ వదలను అంటూ తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. బుధవారం ఉదయం నగరంలోని ఆయన కార్యాలయంలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో కేవలం కక్షపూరితంగా వ్యవహరిస్తూ తమపై తమ కుటుంబంపై అక్రమ కేసులను బనాయించి జైలుకు పంపించారని తీవ్రస్థాయిలో మండిపడ్డారు.



# ఎవరినీ వదలను...

అనంతపురం, మేజర్ న్యూస్ :
వాహనాల కేసులో ఎలాంటి తప్పిదం లేకపోయినా కేవలం తమ కుటుంబాన్ని ఇబ్బందులకు గురి చేయాలనే ఉద్దేశంతోనే గత ప్రభుత్వం నిబంధనలను ఉల్లంఘించి కేవలం కక్ష పూరిత వ్యవహారంతో ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ తన కుటుంబాన్ని తీవ్ర ఇబ్బందులకు గురి చేసిందని మండిపడ్డారు. తాను ఐదు ఏళ్ళ కాలంలో అనుభవించిన మానసిక క్షోభకు గత ప్రభుత్వంలోని పెద్దలే ప్రధాన కారణమని తీవ్ర స్థాయిలో మండిప డ్డారు. కేవలం ఫస్ట్ ఎయిడ్ లేకపోతే వాహనాలను సీజ్ చేసే అధికారం




అన్యాయం చేసిన అధికారులపై న్యాయ పోరాటం

- తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి
- ప్రభుత్వ అండ చూసుకునే అధికారులు మా కుటుంబంపై పెత్తనం



గత ప్రభుత్వ వేధింపులకు బదులు ఇస్తాం

అక్రమ కేసులతో నష్టపోయాం..





03 పేజీలో

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న జేసీ ప్రభాకర్ రెడ్డి

ఇది తోపు ప్రకాష్ రెడ్డి పరిజ్ఞానం, పని తనం

ప్రాజెక్టు గేట్ల మరమ్మతులకు వెంటనే అంచనా తయారు చేయండి

లక్ష ఎకరాలకు నీరు ఇస్తామని.. కనీస పరిజ్ఞానం లేకుండా పేరూరు ప్రాజెక్టు గేట్లు విరగ్గొట్టారని మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డిపై మాజీ మంత్రి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత విరుచుకుపడ్డారు. తన ఎన్నికల హామీల్లో కీలకమైన పేరూరు ప్రాజెక్టును ఆమె బుధవారం పరిశీలించారు. రామగిరి మండలంలో ఉన్న అప్పర్ పెన్నార్ ప్రాజెక్ట్ (పేరూరు ప్రాజెక్ట్)ను సంబంధిత శాఖ అధికారులతో కలసి పరిశీలించారు.



# నీరు ఇస్తామని..

02

## ప్రాజెక్టు గేట్లు విరగ్గొట్టారు

**అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం**

**తన హామీల్లో కీలకమైన పేరూరు ప్రాజెక్టును పరిశీలించిన సునీత**

రామగిరి మేజర్ న్యూస్ :
జీడిపల్లి రిజర్వాయర్ నుంచి పేరూరు ప్రాజెక్ట్ వరకు నిర్మించే పరిటాల రవీంద్ర సాగునీటి కాలువతోపాటు పుట్టకనుమ, సోమర వాండ్లపల్లి రిజర్వాయర్ల నిర్మాణం కోసం ఏర్పాటు చేసిన శిలాఫల కాలను ఆమె సందర్శించారు. అప్పట్లో 805కోట్ల నిధులతో అప్ప టి ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా ఈ శిలాఫల కాలు ఆవిష్కరించబడ్డాయి. అనంతరం విరిగిన ప్రాజెక్టు గేట్లను కూడా పరిశీలించి.. ఏం చేయాలన్నది చర్చించారు.



రబీ 2023-24 కరువు పరిస్థితులపై

# ఇంటర్ మినిస్టీరియల్ సెంట్రల్ టీం సమీక్ష

**రాష్ట్రంలో 87 మండలాలను కరవు మండలాలుగా గుర్తింపు**

**2,52,577.03 హెక్టార్లలో రూ.228 కోట్లు నష్టం**

**పంట నష్టం వివరాలను కేంద్ర ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనున్న బృందం**

అనంతపురము, మేజర్ న్యూస్ :
అనంతపురం కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో రబీ 2023-24లో కరువు పరిస్థితిపై బుధవా రం ఇంటర్ మినిస్టీరియల్ సెంట్రల్ టీం సమీక్ష నిర్వహిం చారు. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తో కలిసి ఇంటర్ మినిస్టీరి యల్ సెంట్రల్ టీం లీడర్ (జాయింట్ సెక్రటరీ ,సిఈఓ, పి.ఎం. ఎఫ్.బి.వై డిపార్ట్మెంట్ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ ఫార్మర్స్ వెల్ఫేర్, న్యూఢిల్లీ)

02



అనంతలో 14 మండలాల కరువు పరిస్థితిని

# కేంద్ర బృందానికి వివరించాం

**క్షేత్రస్థాయిలో పర్యటించి కేంద్ర ప్రభుత్వానికి అందజేయనున్న అందచేయనున్న బృందం : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్**

**అనంతపురము, మేజర్ న్యూస్ :** రబీ 2023-24 సంవత్సరానికి అనంతపురము జిల్లాలో 14 మండలాల కరువు పరిస్థితిని కేంద్ర బృందానికి వివరించామని జిల్లా కలెక్టర్ వినోద్‌కుమర్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో బుధవారం ఆంధ్రప్ర దేశ్ రాష్ట్రంలో రబీ 2023-24లో కరువు పరిస్థితిపై నిర్వహించిన సమీక్ష సమావేశంపై జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ప్రెస్ మీట్ నిర్వహించి సమావేశపు వివరాలను

మిగతా 3లో

## ఫాదర్ ఫెర్రర్ ఆశయాలను కొనసాగిస్తాం

### 15వ వర్ధంతిలో సాకే హరి



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** జీవితకాలం పేద ప్రజల అభ్యున్నతకై సేవలందించిన ఫాదర్ విన్సెంట్ పెర్రర్ ఆశయాలు కొనసాగిస్తామని ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకేరి పేర్కొన్నారు. బుధవారం ఫాదర్ విన్సెంట్ పెర్రర్ 15వ వర్ధంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందున్న అయన విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సాకే హరి మాట్లాడుతూ..పెర్రర్ స్పెయిన్ దేశంలో జన్మించి కరువు జిల్లాలో అడుగుపెట్టి అనేక అభివృద్ధి, చైతన్య కార్యక్రమాలు చేశారని పేద ప్రజలు పెర్రర్ ఎప్పటికీ మర్చిపోలేరన్నారు. సేవకు మారు పేరు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ అని కొనియాడారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు శివన్న, మారెప్ప, రామకృష్ణ, ఈశ్వరయ్య, గణేషు, ఓబులేసు, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబంధనలు పాటించని ఎస్సార్ కళాశాల..

### అధిక ఫీజులు వసూలు చేస్తూ పుస్తకాలు విక్రయిస్తున్న కళాశాలపై చర్యలు తీసుకోండి.. : ఆర్ ఐ ఓ కు ఎస్ఎఫ్ఐ వినతి



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించకుండా అధిక ఫీజులు వసూలు చేస్తూ అక్రమంగా పుస్తకాలను విక్రయిస్తున్న ఎస్ ఆర్ కళాశాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పరమేష్ డిమాండ్ చేశారు. బుధవారం ఆర్ఐఓ కార్యాలయంలో ఆర్ఐవో ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఎస్సార్ జూనియర్ కళాశాలలో సందర్శించి తనిఖీలు చేసి సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకురాలు రజిత, జిల్లా ఉపాధ్యక్షులు సిద్దు, నగర నాయకులు భీమేష్, చందు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యానవనానికి ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానించడం శుభ పరిణామం...

### జనసేన జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పంచాయతీ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా అటవీ పర్యావరణ సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిగా పవన్ కళ్యాణ్ బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించిన శుభ సందర్భంగా జనసేన జిల్లా ఉపాధ్యక్షులు అంతే ఈశ్వరయ్య శుభాకాంక్షలు తెలిపారు. పదవి బాధ్యతలు తీసుకున్న వెంటనే ఉద్యానవన సంబంధిత పనులకు ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానం చేస్తూ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సంతకం పెట్టడం శుభ పరిణామం అని ఈశ్వరయ్య పేర్కొన్నారు.

## సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును పరిశీలించిన ఎమ్మెల్యే కాలవ

### నీటి విడుదలకు అడ్డంకులన్నీ తొలగించండి



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** రాయదుర్గం నియోజకవర్గం ప్రజలు దాహార్తి తీర్చే కనేకల్ సమ్మర్ స్టోరేజ్ ను బుధవారం రాయదుర్గం నియోజకవర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు మాట్లాడుతూ తుంగభద్ర డ్యాము లో ఇప్పుడిప్పుడే నీటి ప్రవాహం మొదలైంది అన్నారు. 5.5 టిఎంసి నీరు డ్యాములో ఉంది అన్నారు. తుంగభద్ర ఎగువ కాలువకు నీళ్లు ప్రవాహం అందాలంటే 20 టీఎంసీలు నీరు డ్యామ్‌లో నిల్వ ఉండాలన్నారు. కాబట్టి నెల రోజుల లోపే నీటి సరఫరా ఎస్ఎస్ ట్యాంకు వస్తుందని భావిస్తున్నామన్నారు. తగినంత నీరు తుంగభద్ర డ్యామ్‌లో లేనందున ఎత్తిపోతల ద్వారా ఎస్ఎస్ నీటిని ఎంత త్వరగా నీరు అందించేలా అధికారులు కృషి చేయాలి అన్నారు. హెచ్ ఎల్ సి కాల్వకు నీరు వచ్చిన వెంటనే సమ్మర్ స్టోరేజ్ కు నీటిని విడుదల చేసేందుకు పంపులు మోటార్లు సిద్ధంగా ఉంచుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం తెదేపా నాయకులు టౌన్ అధ్యక్షులు పసుపులేటి నాగరాజు, డి హిరేహాల్ కన్వీనర్ హనుమంత రెడ్డి, కడ్డీపూడి మాబు, పూజారి శివ, బండి కపిల్, మైనార్టీ నాయకులు ఇనాతుల్లా, కనేకల్ కన్వీనర్ కలేకుర్తి లాలెప్ప, వేలూరి మరియప్ప, బిటి రమేష్, ఈరప్ప, వెంకటేష్ చౌదరి, టౌన్ ప్రెసిడెంట్ అనిల్ కుమార్, మాల్యం ఎల్లప్ప, కురుబ తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ మినిస్టీరియల్ సెంట్రల్ టీం సమీక్ష

▸▸ మొదటి పేజీ తరువాయి



రితేష్ చౌహాన్ ఐ.ఏ.ఎస్, డిపార్ట్మెంట్ ఆఫ్ ఎక్స్పెండిచర్ డైరెక్టర్ చిన్మయ్ పుండ్లిక్ రావ్ గోత్మారే ఐ.ఏ.ఎస్, రెవెన్యూ, డిజా స్టర్ మేనేజ్మెంట్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్, ఏపీఎస్డీఎంఏ ఆర్.కూర్మ నాథ్ ఐ.ఏ.ఎస్, జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ, డిజాస్టర్ మేనేజ్మెంట్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఏపీఎస్డీఎంఏ ఆర్.కూర్మనాథ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కరువు పరిస్థితులను వివరించారు. 2023-24 రబీలో 87 మండలాలు కరువు మండలాలుగా గుర్తించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో అక్టోబర్, నవంబర్, డిసెంబర్ - 2023లో మైనస్ 19.1 శాతం వర్షపాతం తక్కువగా నమోదయిందన్నారు. రాష్ట్రంలో నెల్లూరు జిల్లాలో 10 మండలాలు, కర్నూలు జిల్లాలో 18 మండలాలు, నంద్యాల జిల్లాలో 13 మండలాలు, అనంతపురం జిల్లాలో 14 మండలాలు, శ్రీ సత్యసాయి జిల్లాలో ఒక మండలం, ప్రకాశం జిల్లాలో 31 మండలాలు.. కలిపి మొత్తం 87 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించడం జరిగిందన్నారు. వ్యవసాయానికి సంబంధించి ఎన్.డి.ఆర్.ఎఫ్ నామ్స్ ప్రకారం 2,37,565 రైతులకు సంబంధించి 2,52,577.03 హెక్టార్లలో 228.03 కోట్ల రూపాయల నష్టం జరిగిందని తెలిపారు. జిల్లాల వారీగా పంట నష్టం వివరాలు, పశుసంవర్ధక శాఖ, తాగునీటి సరఫరా, అర్బన్ వాటర్ సప్లై వివరాలను, ఉపాధి హామీ పథకం కింద రిలీఫ్ ఎంప్లాయ్మెంట్ వివరాలను పూర్తిస్థాయిలో ఆయా శాఖల అధికారులు వివరించడం జరిగింది. జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ మాట్లాడుతూ.. అనంతపురం జిల్లా 10,204.35 ఎస్క్వే. కిలోమీటర్ల వైశాల్యంతో ఉందని, 22.41 లక్షల జనాభా ఉందని, మూడు రెవెన్యూ డివిజన్లు, 32 మండలాలు, 1,084 హ్యాబిటేషన్స్ ఉన్నాయన్నారు. జిల్లాలో ఒక కార్పొరేషన్, 5 మున్సిపాలిటీలు, 7 అసెంబ్లీ నియోజకవర్గాలు, సత్యసాయి జిల్లాలోని ఒక అసెంబ్లీ నియోజకవర్గం (ఒక పార్ట్) ఉందన్నారు. జిల్లాలో 2023-24 రబీకి సంబంధించి 14 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించడం జరిగిందన్నారు. జిల్లాలో 2022- 23 కు సంబంధించి జూన్, జూలై, ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో 319.6 మి. మీ. వర్షపాతం కురవాల్సి ఉండగా, 40.6 శాతం అధికంగా 449.3 మి. మీ కురిసిందని, అదే 2023-24కు సంబంధించి 247.4 మి. మీ వర్షం కురువగా మైనస్ 22.6 శాతం నమోదయిందన్నారు. అదే 2023-24కు సంబంధించి అక్టోబర్ నుంచి మే నెల వరకు మైనస్ 21.8 శాతం వర్షపాతం తక్కువగా నమోదు అయిందన్నారు. దేశంలో జైసల్మేర్ తర్వాత అత్యంత తక్కువ వర్షపాతం జిల్లాలో నమోదు అవుతుందన్నారు. ఈశాన్య రుతుపవనాలకు సంబంధించిన వర్షపాతం వివరాలను వెల్లడించారు. భూగర్భ జలాలకు సంబంధించి 2023 మే నెలలో 7.67 మీటర్ల లోతులో ఉండగా, నవంబర్ నాటికి 10.14 మీటర్లకు, మే 2024 నాటికి 15.22 మీటర్ల లోతుకు వెళ్లాయన్నారు. ఇరిగేషన్ సంబంధించి బళ్లారి జిల్లాలోని తుంగభద్ర హై లెవెల్ కెనాల్ జిల్లాకు అతిపెద్ద లైఫ్ లైన్ అని, 2023-24లో తక్కువ వర్షపాతం వల్ల జిల్లాకు 32.5 టీఎంసీలు నీటిని కేటాయించినా, 16.071 టిఎంసిలు మాత్రమే రావడం జరిగిందన్నారు. బీటీ ప్రాజెక్టు 2 టీఎంసీల కెపాసిటీ ఉన్నా 2023-24లో కేవలం 0.540 టీఎంసీల నీరు మాత్రమే వచ్చిందన్నారు. వ్యవసాయానికి సంబంధించి జిల్లాలో సాధారణ విస్తీర్ణం 1,23,185 హెక్టార్లు ఉండగా, రబీ 2023-24 లో తీవ్రమైన కరువు పరిస్థితుల కారణంగా 50 - 70 శాతం పంట నష్టం సంభవించిందన్నారు. జిల్లాలో 39,694 మంది రైతులకు సంబంధించి 53,014 హెక్టార్లకు ఎన్.డి.ఆర్.ఎఫ్ నిబంధనల ప్రకారం 4,506.24 లక్షల ఇన్పుట్ సబ్సిడీకి ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పంట నష్టం వివరాలను ఫోటోల రూపంలో ప్రదర్శించారు. రూరల్ వాటర్ సప్లై కి సంబంధించి సమ్మర్ 2023-24లో జిల్లాలోని 5,757 చేతిపంపులకు 2,256 పంపులు, ఎస్.వి.ఎస్ పథకాల కింద 1,925కు గాను 245, ఎం.వి.ఎస్ పథకాల కింద 29కి రెండు, 5 సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ లలో 4 నీరు లేక ఎండిపోయాయన్నారు. ఈ సందర్భంగా పశు సంవర్ధక శాఖ, అర్బన్ వాటర్ సప్లై నష్టం వివరాలను పూర్తిగా తెలియజేశారు. వ్యవసాయం కింద 45.06 కోట్ల రూపాయలు, పశు సంవర్ధక శాఖ కింద 5.38 కోట్లు, గ్రామీణ నీటిపారుదల కింద 3.05 కోట్లు, అర్బన్ వాటర్ సప్లై కింద 3.17 కోట్లు, ఎంజీఎన్ఆర్ఇజిఎస్ కింద 78.60 కోట్ల రూపాయల కలుపుకొని మొత్తం 135.26 కోట్ల రూపాయల ఆర్థిక సహాయం జిల్లాకు అవసరమవుతుందని కోరారు. జిల్లాలో శ్రీ సత్యసాయి పథకం కింద తాగునీటి సరఫరాకు సంబంధించిన వివరాలను వివరణాత్మకంగా తెలియజేశారు. ఇంటర్ మినిస్టీరియల్ సెంట్రల్ టీం అధికారులు ఉపాధి హామీ పథకం కింద ఎంత మంది 100 రోజుల పని పూర్తి చేసుకున్నారు, గత ఐదేళ్లలో 100 రోజుల పని పూర్తి చేసిన మండలాలు ఎన్ని ఉన్నాయి, ఉపాధి హామీ కింద అదనంగా మరో 50 రోజుల పని దినాలు ఎక్కడెక్కడ కావాలని అడుగుతున్నారు, గత ఏడాది వేజ్ ఎంప్లాయిమెంట్, క్రాఫ్ కటింగ్ ఎక్స్పరిమెంట్, పంట నష్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో హైదరాబాద్ డిటిఈ. ఆఫ్ ఆయిల్ సీడ్స్ డెవలప్మెంట్ డైరెక్టర్ డా.కె.పొన్ను స్వామి, న్యూ ఢిల్లీ ఎంఎంసిఎఫ్సి డిపార్ట్మెంట్ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ ఫార్మర్స్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ సునీల్ దూబే, డ్రింకింగ్ వాటర్, శానిటేషన్ శాఖ డిప్యూటీ అడ్వైజర్ ఆశిష్ పాండే, రూరల్ డెవలప్మెంట్ శాఖ అండర్ సెక్రెటరీ అరవింద్ కుమార్ సోనీ, ఏపీఎస్డీఎంఏ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సి.నాగరాజు, గ్రౌండ్ వాటర్ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ విశ్వేశ్వరరావు, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ జగ్గారావు, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ బ్రహ్మాజీ, పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ ఈశ్వరరావు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఎహసాన్ భాష, రూరల్ డెవలప్మెంట్ జాయింట్ కమిషనర్ శివప్రసాద్, డిఆర్ఓ రామకృష్ణారెడ్డి, వ్యవసాయ శాఖ ఉమ్మడి జిల్లా అధికారులు ఉమామహేశ్వరమ్మ, సుబ్బారావు, పశుసంవర్ధక శాఖ జెడి సుబ్రహ్మణ్యం, గ్రౌండ్ వాటర్ డిడి తిప్పేస్వామి, డ్వామా పిడి వేణుగోపాల్ రెడ్డి, పబ్లిక్ హెల్త్ ఎస్ఈ శ్రీనాథ్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఎహసాన్ భాష, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆర్డి పీవీఎస్ఎన్ మూర్తి, సిపిఓ అశోక్ కుమార్, డిఆర్డిఏ పిడి నరసింహారెడ్డి, పబ్లిక్ హెల్త్ ఈఈ సతీష్ రెడ్డి, ఏ.ఆర్.ఎస్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ మరియు హెడ్ బి.సహదేవరెడ్డి, అనంతపురం, కర్నూలు, నంద్యాల, ప్రకాశం, శ్రీ సత్య సాయి, నెల్లూరు జిల్లాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నీరు ఇస్తామని.. ప్రాజెక్టు గేట్లు విరగ్గొట్టారు

▸▸ మొదటి పేజీ తరువాయి

వెంటనే గేట్ల మరమ్మతులకు అంచనాలు తయారు చేయాలని సునీత ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో వర్షపు నీటితో ప్రాజెక్ట్ నిండితే... అత్యుత్సాహంతో ప్రాజెక్ట్ గేట్లు ఎత్తే క్రమంలో 5, 8 వ గేట్లను ప్రకాష్ రెడ్డి విరగ్గొట్టారన్నారు. ప్రాజెక్ట్ 5, 8 వ గేట్స్ పూర్తిగా పాడయ్యాయని.. 6వ గేట్ చైన్ లింక్స్ పాడయ్యాయన్నారు. మొత్తం ప్రాజెక్ట్ 8గేట్లు ఫంక్షనింగ్ సరిగా లేదని.. లిగ్మెంట్స్, మోటార్స్, స్టార్టర్ బాక్స్ లు, వైరింగ్ మరమ్మతులు చేయించాల్సిన అవసరం ఉందని అధికారులు తెలిపారన్నారు. మరమ్మత్తుల కోసం 1.26 కోట్లతో అంచనా వేసి అనుమతులకోసం ప్రభుత్వానికి పంపుతున్నట్టు చెప్పారు. ఇప్పటికే సంబంధిత శాఖ ఎస్ఈ, సీఈలు విజయవాడ మీటింగ్ వెళుతున్న సందర్భంగా ఈ గేట్స్ సమస్యను ఉన్నత స్థాయికి తీసుకెళ్లి నిధులు విడుదల చేయించాలని సూచించారు. గేట్స్ మరమ్మత్తు చేయకపోతే వర్షపు నీరు నిలువ చేయడానికి అవకాశం లేదన్నారు. ఎక్కువ నీరు వస్తే బయటకు పంపడానికి అవకాశం ఉండదని.. ప్రాజెక్ట్ దెబ్బతింటుందన్నారు. గత టీడీపీ ప్రభుత్వం హయాంలో 22 కోట్ల జైకా నిధులు మంజూరు చేయగా.. ఆ నిధులతో గత పాలకులకు అభివృద్ధి చేయడం చేతకాలేదని విమర్శించారు. త్వరలోనే ప్రాజెక్టుకు నీరందించే పనులు ప్రారంభమవుతాయన్నారు.

## ఫెర్రర్ వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం




**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో విన్సెంట్ ఫెర్రర్ వర్ధంతిని పురస్కరిం చుకుని స్థానిక ప్రభుత్వాసు పత్రిలో, మరియు వివిధ వృద్ధాశ్రమాలలో నారాయణ సేవ కార్యక్రమం(అన్నదానం) నిర్వహించి అన్నప్రసాదం పంచి పెట్టా రు. ఈ సందర్భంగా అధ్యక్షుడు డా.విజయసాయి కుమార్ మాట్లాడుతూ విన్సెంట్ ఫెర్రర్ చేసిన సేవలు అమోఘమని ముఖ్యంగా విద్య, వైద్య రంగంలో జిల్లా వ్యాప్తంగా ఎంతో చక్కని సేవలు అందించారని వారి సేవలను అనంతపురము ప్రజలు గుర్తుంచుకుంటారని ఆయన తెలిపారు. వారి సేవలను స్ఫూర్తి గా తీసుకొని మేము కూడా వారి బాటలో నడుస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయి ట్రస్ట్ సభ్యులు రాఘవ,నారాయణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బృందానికి వివరించాం..

▸▸ మొదటి పేజీ తరువాయి

తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్రం నుండి ఇంటర్ మినిస్ట్రీ యల్ సెంట్రల్ టీమ్ రబీ 2023-24 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన పంట నష్టాలు, పశువులకు గడ్డి, తాగునీటి ఇబ్బందులు, కరువు పరిస్థితులకు సంబంధించి వివరాలు పరిశీలించడానికి కేంద్ర బృందం వచ్చిందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆరు జిల్లాలను గుర్తించడం జరిగిందన్నారు. ఇంటర్ మినిస్ట్రీయల్ సెంట్రల్ టీమ్ మూడు బృందాలుగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి వచ్చారని.. అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలో మొదటి బృందం పర్యటిస్తుందని, కర్నూలు, నంద్యాల జిల్లాలలో రెండో బృందం పర్యటిస్తుందని, నెల్లూరు జిల్లా, ప్రకాశం జిల్లాలో మూడో బృందం పర్యటిస్తుందని తెలిపారు. ఏ.పి డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ ఎండి కూర్మనాథ్, ఐఏఎస్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున వచ్చి రాష్ట్రంలో ఉన్న రబీ కరువు పరిస్థితి గురించి క్షుణ్ణంగా కేంద్ర బృందానికి వివరించడం జరిగిందని తెలిపారు. అనంతపురం జిల్లాలోని 14 మండలాల కరువు పరిస్థితిని బృందానికి వివరించడం జరిగిందని తెలిపారు. కేంద్ర బృందం శ్రీ సత్యసాయి జిల్లాకు బయలుదేరిందని, ఈనెల 20వ తేదీన ఉరవకొండ, విడపనకల్లు, వజ్రకరూరు మండలాలలో పర్యటన చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కూడా వచ్చి మంచినీటి ఇబ్బందుల గురించి కేంద్ర బృందానికి తెలియజేశారన్నారు. క్షేత్రస్థాయిలో రేపు, ఎల్లుండి గ్రామాలలో పర్యటించి అక్కడ రైతులను కలిసి ఇంటర్ మినిస్ట్రీయల్ సెంట్రల్ టీమ్ చర్చించడం జరుగుతుందన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ కాకుండా 56 కోట్లు ఆర్థిక సహాయం అడిగామన్నారు. ఈరోజు, రేపు క్షేత్రస్థాయిలో వెళ్ళినప్పుడు అక్కడ మండల అధికారులతో, గ్రామస్థాయి అధికారులతో మాట్లాడడం జరుగుతుందని, ఇంటర్ మినిస్ట్రీయల్ సెంట్రల్ టీమ్ బృందం రెండు రోజుల పర్యటన ముగిసిన అనంతరం విజయవాడకి వెళ్లి చీఫ్ సెక్రటరీ గారిని కలవడం జరుగుతుందని, వారు క్షేత్రస్థాయిలో పరిశీలించిన వివరాలను తెలియజేయడం జరుగుతుందన్నారు. ఇంటర్ మినిస్ట్రీయల్ సెంట్రల్ టీమ్ పర్యటించి, పరిశీలించి తయారు చేసిన నివేదికను కేంద్ర ప్రభుత్వానికి అందజేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి పాల్గొన్నారు.

## పట్టణంలో దోమల నియంత్రణకు ఫాగింగ్ పనులు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** స్థానిక మేజర్ పంచాయతీ పరిధిలోని పలు ప్రాంతాల్లో జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు దోమల నియంత్రణకు విస్తృతంగా చర్యలు చేపట్టినట్లు పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్ తెలిపారు. బుధవారం సాయంత్రం సీజనల్ వ్యాధులు నిర్మూలనలో భాగంగా పలు కాలనీల్లో పాగింగ్ పనులు చేపట్టారు. పట్టణంలో సీజనల్ వ్యాధులు ప్రబులుతున్న నేపథ్యంలో మలేరియా వారోత్సవాల్లో భాగంగా విష జ్వరాల ఉధృతి నియంత్రణే లక్ష్యంగా దోమల నియంత్రణకు అవసరమైన చర్యలు చేపట్టినట్లు పంచాయతీ కార్యదర్శి తెలిపారు. ఆయన పర్యవేక్షణలో పాతపేట ప్రాంతం పరిధిలోని జై నబ్బీ దర్గా, ఆంజనేయ స్వామి గుడి, బీరప్ప స్వామి సందు, గుర్రం వెంకన్న ఇంటి పరిసర ప్రాంతాల్లో, ప్యారం కేశవ ఇంటి పరిసరాలు భజన మందిరం, బీరువాల మస్తాన్ వీధి తదితర ప్రాంతాల్లో పంచాయతీ సిబ్బంది పాగింగ్ పనులకు విస్తృత చర్యలు చేపట్టారు. పారిశుద్ధం పై ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నట్లు పంచాయతీ కార్యదర్శులు తెలిపారు.

## ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి హామి సిబ్బందితో సమీక్ష సమావేశం

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** జిల్లా అధికారుల ఆదేశాల మేరకు, ఎంపిడివో కార్యాలయం నందు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ సిబ్బందితో బుధవారం ఎంపీడీవో సుబ్బరాజు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం క్రింద ( ఎంసిసి, బెలుగుప్ప) నందు పనిచేయుచున్నా ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్స్, కంప్యూటరు ఆపరేటర్స్ మరియు అకౌంట్స్ అసిస్టెంట్స్ లతో 1) లేబర్ రిపోర్టింగ్ 2) హార్టికల్చర్ సర్వైవల్ క్యాప్చర్ 3) న్యూ హార్టికల్చర్ ఎస్టిమేట్స్ 4) జనరల్ వర్క్స్ 5) మండల్ ప్లాన్స్ 6) వర్క్ కంప్లేషన్ సిజిఐ కార్యక్రమాలు మరియు తదితర అంశాలపై సమీక్షా సమావేశం ఎంపిడివో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ (హౌసింగ్) శివా రెడ్డి, ఏపీవో సూర్య ప్రకాష్, జె ఈ జయలక్ష్మి, టెక్నికల్ అసిస్టెంట్స్ నాగేంద్రప్ప, స్వాతి, అరవింద్, కంప్యూటరు ఆపరేటర్ నిర్మల మరియు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొనడం జరిగినది.

# ఎవరినీ వదలను....

▸▸ మొదటి పేజీ తరువాయి

ఎవరిచ్చారు అంటూ ప్రశ్నించారు.

వాహనాలకు పర్మిట్ అవసరమా అంటూ ప్రశ్నించారు. ఒక వాహనానికి అవసరమైన అన్ని దస్తావేజులను ఉండబట్టే తాము వాహనాలను యథేచ్ఛగా నడుపుకుం టున్నామని కేవలం అధికారులు ప్రభుత్వ అండదండలతో వారి కనుసన్నలలో తమపై పూర్తిగా కక్ష పూరితంగా వ్యవహరించి తమ వాహనాలను పూర్తిగా నిలుపుదల చేశారని ధ్వజమెత్తారు. ఒక్కో అంశానికి సంబంధించి 100 నుంచి 500 వరకు ఫైన్ వేసే చోట ఎలాంటి నిబంధనలను పాటించకుండా కేవలం ప్రభుత్వ అండదం డలతో వాహనాలనే సీజ్ చేసి మానసిక ఆనందాన్ని పొందారని మండిపడ్డారు. గత ప్రభుత్వ హయాంలో జిల్లా అధికారులుగా వ్యవహరించిన వాహన తనిఖీ అధికారులు శివప్రసాద్, ప్రసాద్‌లు ఇష్టానుసారంగా వ్యవహరించి తమ వాహనాలను తిరగకుండా అడ్డుకున్నారని మండిపడ్డారు. దేశమంతా వాహనాలపై సీజ్ ఉంటే పంజాబ్‌తో పాటు ఇతర రాష్ట్రాలలో ఎట్లా కొనుగోలు చేశారని ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా వాటిపై నిషేధం ఉంటే ఇతర రాష్ట్రాలలో వాటి క్రయవిక్రయాలు ఎలా సాగాయి అంటూ ప్రశ్నించారు. వీటికి సంబంధించి అన్ని దస్తావేజులను తాము అందించినప్పటికీ కేవలం కక్ష ధోరణితో తమపై తన కుటుంబంపై లేనిపోని ఆరోపణలు చేస్తూ తమను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారంటూ మండిపడ్డారు. గత ప్రభుత్వ హయాంలో తనకు పూర్తి అన్యాయం జరిగిందని స్పష్టం చేశారు. తాను అత్యంత నిజాయితీపరుడినని ఎంత చెప్పినా అధికారులు మొండి వైఖరితో తనపై కక్షగా వ్యవహరించారే తప్ప తాము చెప్పిన ఏ అంశాన్ని పరిగణలోకి తీసుకోలేదన్నారు.





### ఒక్కొక్కడి అంతు చూస్తా ..

గత ప్రభుత్వ హయాంలో తమపై తన కుటుంబంపై ఇష్టానుసారంగా వ్యవహరించిన అధికారుల తీరుపై తన తీరు ఎప్పటికీ మారదని వారి అంతు చూస్తానని ఆయన హెచ్చరించారు. అధికారులు ఖబర్దార్ అంటూ వార్నింగ్ ఇచ్చారు. తనకు జరిగిన అన్యాయంపై ఆయా శాఖల అధికారుల ఇంటి ఎదుట బయటాయించి వారిని నిలదీస్తానని హెచ్చరించారు. కేవలం ప్రభుత్వ అండదండలతోనే ఇష్టానుసారంగా వ్యవహరించి తన కుటుంబాన్ని రోడ్డుకు ఈడ్చిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. వందల సంఖ్యలో ఉన్న తన వాహనాలు చిలుము పట్టి నిరుపయోగంగా ఉన్నాయన్నారు. మాజీ ఎమ్మెల్యే ప్రోద్బలంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు తన రెండు బస్సులను నిర్దాక్షిణ్యంగా కాల్చివేశారని తెలిపారు. ఆ పాపం ఎవరిది అంటూ ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో ఐఏఎస్, ఐపీఎస్ అధికారులే ఇష్టానుసారంగా వ్యవహరించారని ఇందుకే గత ప్రభుత్వానికి ఈ గతి పట్టిందని హెచ్చరించారు. గత ఎమ్మెల్యే అండ



దండలతో అఘాయిత్యానికి పాల్పడ్డారన్నారు. తమకు న్యాయం జరిగేంతవరకు తన పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ఆయా శాఖల అధికారుల ఇంటి వద్ద న్యాయం జరగకపోతే జిల్లా ఎస్పీ కార్యాలయం ఎదుట కూర్చుం టానని తెలిపారు. తన కుటుంబం తన కుమారుడు తన కోడలితో సహా రోడ్డుకిర్చారని వారితో కలిసే ఆయా శాఖల అధికారుల ఇళ్లను ముట్టడిస్తానని హెచ్చరించారు. ఎలాంటి అవకాశం లేకపోయినా తమ తప్పు లేకపోయినా 307 రౌడీషీటర్ల కేసులను నమోదు చేసి తమను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగం కల్పించిన హక్కుల నేతృత్వంలో తాను ఎప్పటికీ న్యాయపోరాటం చేస్తానని విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. కేవలం తమపై అక్రమ కేసులు బనాయించి మానసిక ఆనందాన్ని పొందారని తెలిపారు. తమకు న్యాయం జరిగేంత వరకు ఎవరిని వదిలిపెట్టనని ధర్మ యుద్ధంలో నరుకుతామని హెచ్చరించారు. కావాలంటే పార్టీకి రాజీనామా చేసి తనకు న్యాయపోరాటం జరిగేంతవరకు పోరాడతానన్నారు. అక్రమంగా అన్యాయంగా తమపై ఈడీ కేసులను నమోదు చేశారన్నారు. ఈ జిల్లాలో చెక్ రిపోర్ట్ ను రాయలేని పరిస్థితుల్లో చిత్తూరు జిల్లా నుంచి చెక్ రిపోర్ట్ ఆధారంగా చేసుకుని తమపై అక్రమ కేసులను బనాయించారన్నారు. పేర్ని నాని, సజ్జల రామకృష్ణారెడ్డిపై ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు తమపై కేసులు బనాయించేందుకు వారు ప్రత్యేక ప్రోద్బలంతో వ్యవహరించారని తెలిపారు. తన కుటుంబం తన తాత ముత్తాతల నుంచి వాహనాలను నడిపి తమ కుటుంబం జీవనం సాగిస్తోందని గుర్తు చేశారు. తన తండ్రి బొగ్గుల బస్సును నడిపి పరిమిట్‌తో వాటిని నడిపించారని గుర్తుంచుకోవాలని తెలిపారు. పేర్ని నాని తండ్రి పేరుని కృష్ణమూర్తితో కూడా తనకు సత్సంబంధాలు ఉండేవని గుర్తు చేశారు. 1941 లోనే బొగ్గుల బస్సులు పరిమిట్‌తో నడిపిన చరిత్ర తమదని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. తనకు ప్రభుత్వంతో పార్టీతో సంబంధం లేకుండా తనకు న్యాయం జరిగేంత వరకు న్యాయపోరాటం చేస్తానని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ లాయర్ తమ వాహనాలపై కేసులు పెట్టరాదని నివేదికలు అందించిన అధికార యంత్రాంగం వాటిని పట్టించుకోకుండా తమపై అక్రమ కేసులను బనాయించారని తెలిపారు. అధికారులు వారి డ్యూటీ వారు చేసి ఉంటే నేడు ఈ పరిస్థితి ఉండేది కాదన్నారు. అన్ని అనుమతులు ఉన్న రిజిస్ట్రేషన్ పత్రాలను చూపించిన కేవలం కక్షపూరితంగా వ్యవహరించి తమను ఇబ్బందులకు గురి చేశారన్నారు. తమకు సంబంధించిన వాహనాలు పూర్తిగా న్యాయబద్ధమైనవని, న్యాయ పోరాటం చేసి గెలుపు సాధిస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# కమలానగర్‌లో కార్పొ“రేటర్”

**అనంతపురం కార్పొరేషన్, మేజర్ న్యూస్ :**

అయితే ప్రభుత్వ ఖజానాకి గండి కొట్టేలా కమలా నగర్ ను కొందరు పాలకులు, అధికారులను చెప్పు చేతుల్లో పెట్టుకొని వాడుకునే దాన్నిబట్టి కరెంట్ మీటర్‌కు ఏ విధంగా అయితే పన్ను వసూళ్లు చేస్తామో, ఆ స్థాయికి ఏ మాత్రం తగ్గకుండా ఇక్కడ ఒక్కో భవంతికి ఒక్కొక్క రకంగా రూ. లక్షల్లో భారీగా వసూళ్లకు తెగబడ్డారని తెలిసింది. అయితే ప్రభుత్వ ఖజానాకు పన్ను రూపేణా పోవాల్సిన మొత్తాలను వారి వ్యక్తిగత ఖజానా నింపుకునేలా దోపిడి పర్వం సాగించారని చెప్పవచ్చు. పక్కా రెసిడెన్షియల్ గా ఉన్న ఈ ప్రాంతాన్ని వారి స్వలాభం కోసం కమర్షియల్ గా మార్చేసి సొంత లాభం చూసుకున్నారని సమాచారం. వసూళ్లలో ఆ కార్పొరేటర్ బినామీలు కమలా నగర్‌లోని ఓ కార్పొరేటర్ పేరును విరివిగా వాడుకుంటూ అనధికారిక భవనాల వద్ద భారీగా వసూళ్లకు తెగబడ్డారని తెలిసింది. ఏ భవంతి వద్దకు వెళ్లినా ‘మేజర్ న్యూస్’ పరిశీలనలో ప్రముఖంగా రామంజి ( కార్పొరేటర్ బినామీ) అనే ఒక వ్యక్తి పేరు వినిపిస్తోంది. ఈయన ఆ ప్రాంతంలో ఎక్కడ నిర్మాణం చేపడుతున్నా ముందే గమనించి, వారితో ఫలానా అధికారికి, ఫలానా కార్పొరేటర్ కు ఇంత ఇవ్వాలి అంటూ వసూళ్లకు పాల్పడ్డారని సమాచారం. ఇదే కాకుండా చాలా చోట్ల కమలానగర్లో అనధికారిక సెల్లార్లు, రెసిడెన్షియల్ అనుమతితో కమర్షియల్ నిర్మాణాలు, అనుమతి ఒకలా, నిర్మాణం మరోలా, అదనపు నిర్మాణాలకు ప్రభుత్వానికి పన్ను రూపేణా పోవాల్సిన మొత్తాలను తన ఖాతాకు బినామీలతో వసూళ్లకు తెగబడ్డాడని తెలిసింది. ఏసీబీ, విజిలెన్స్ ఇంకా దర్యాప్తు సంస్థలు ఒక్కసారి కమలానగర్ ప్రాంతంలో ఏర్పాటైన అనధికారిక భవనాలను పరిశీలిస్తే మొత్తం వ్యవహారం బయటపడుతుందని పలువురు స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాంతంలో కొన్ని భవంతులకు 14 శాతం పన్ను లేకుండా కూడా స్వాహా పర్వం కొనసాగిందని తెలుస్తోంది. ‘మేజర్ న్యూస్’ పరిశీలనలో 14 శాతం పన్ను కాజేసిన మరో భవంతి కూడా వెలుగులోకి వచ్చింది. ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఓ హాస్పిటల్ భవంతికి 14 శాతం పన్ను ప్రభుత్వానికి పోకుండా వ్యక్తిగత వసూళ్లకు పాల్పడ్డారని సమాచారం.



బస్టాండ్ సమీపంలో పీవీకేకే కళాశాల ఎదురుగా 14% పన్ను లేకుండా ఫుల్ డివియేషన్ తో ఓ హాస్పిటల్, మరో కమర్షియల్ బిల్డింగ్ ఫుల్ డివియేషన్‌తో ఈ అనధికారిక భవంతుల నుండి రూ. లక్షల్లో వసూళ్లు



రాజు రోడ్డు వాసన్ ఐ కేర్ హాస్పిటల్ పక్కన ఈ అనధికారిక భవంతి నుండి అక్షరాల రూ. 6 లక్షలు అక్రమ వసూళ్లు



## ఎమ్మెల్యే దగ్గుపాటిని కలిసిన జనసేన నాయకుడు బళ్లారి అనిల్ కుమార్...



**అనంతపురం విద్య మేజర్ న్యూస్**

ఎన్డీఏ కూటమి అనంతపురం శాసన సభ్యులు దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ ని బుధవారం ఆయన నివాసంలో జనసేన నాయకులు బళ్లారి అనిల్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. అనంతపురం నియోజకవర్గ పరిధిలోని నారాయణపురం గ్రామ పంచాయతీ అభివృద్ధికి మీ సహకారం అందించాలని బళ్లారి అనిల్ కోరారు.



## ఏ సి ఏ సౌత్ జోన్ అండర్ 23 అంతర్ జిల్లాల ఛాంపియన్‌షిప్..

### విజేతగా నిలిచిన అనంత జట్టు

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :**

ఏసీఏ సౌత్ జోన్ అండర్ 23 అంతర్ జిల్లాల క్రికెట్ ఛాంపియన్షిప్ విజేతగా అనంత జిల్లా జట్టు నిలిచింది. బుధవారం అనంత క్రీడా గ్రామం గ్రౌండ్ బి లో జరిగిన మ్యాచ్ లో అనంతపురం కడప జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న అనంతపురం జట్టు 50 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 262 పరుగులు చేసింది. ఖాదర్ వలీ 61, వీరారెడ్డి 50, రోహిత్ రోషన్ 43 పరుగులు చేశారు. అనంతరం బ్యాటింగ్ కు దిగిన కడప జట్టు 34.3 ఓవర్లలో కేవలం 140 పరుగులు మాత్రమే చేసి ఆల్ అవుట్ అయింది. అనంత బౌలర్లు దత్తారెడ్డి 3, భార్గవ 3, లీల సాయి రెండు వికెట్లు పడగొట్టడంతో 122 పరుగుల భారీ విజయంతో ట్రోఫీని అనంత జట్టు కైవసం చేసుకుంది. విజేతగా నిలిచిన అనంత జట్టును ఏ డి సి ఏ కార్యదర్శి మధు ఆచారి, మాజీ రంజి ప్లేయర్ షాబుద్దీన్ లు అభినందించారు.

# ఓ తల్లి ఆక్రందన..



### పిల్లల్ని బాగా చదివించుకోవాలనుకోవడమే పాపమా.?

- ఆ కార్పొరేట్ పాఠశాల బ్రాంచ్4లో కంటతడి పెట్టించిన దృశ్యాలు...
- విడతల వారీగా ఫీజు కట్టే సౌలభ్యం ఉన్నా...
- విపరీతమైన ఒత్తిడి చేసిన వైస్ ప్రిన్సిపాల్...
- జిల్లా విద్యాశాఖ అధికారులూ.. మొద్దు నిద్ర వీడండి..

కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దాహానికి కరవు జిల్లాలోని తల్లిదండ్రుల కన్నీటి వెతలు కోకొలలు. విత్తనం వేసే సమయం కావడంతో బంగారు తాకట్టు పెట్టి తీసుకొచ్చిన డబ్బు ఖర్చయి పోయింది. ఇప్పుడు కొంత నగదు చెల్లిస్తాను వారం పది రోజుల్లో మిగిలిన మొత్తం చెల్లిస్తాను అంటూ ఆ తల్లి కంటతడి పెట్టుకుని బ్రతిమలాడిన సంఘటనకు కార్పొరేట్ నాలుగవ బ్రాంచ్ పాఠశాల వేదికగా నిలిచింది. ఇలాంటి కన్నీటి వెతలు పునరావృతం కాకుండా జిల్లా విద్యాశాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకుంటారా.. లేక చేష్టలుడికి చూస్తారా.. ఇలాంటి ఎందరో విద్యార్థుల తల్లుల కన్నీటికి.. తండ్రుల మనో వేదనకు జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రత్యక్ష లేదా పరోక్ష కారణభూతంగా నిలుస్తారా..? ఎప్పుడు నిద్ర ( మామూళ్ల) మత్తు విడుతారో ఏమో..???

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** విద్యను అంగడి సరుకుగా మార్చిన కార్పొరేట్ వ్యవస్థ దాష్టికం ముందు పిల్లలకు ఉన్నత భవిష్యత్తు అందించాలన్న తల్లిదండ్రుల సంకల్పం చిన్నబోతోంది. సమయానికి చేతుల్లో డబ్బులు లేకపోతే పిల్లలను కార్పొరేట్ విద్యాలయాలకు పంపించడం ఎంత భారమో.. ఓ తల్లి ఆక్రందన.. ఆవేదన కంటతడి పెట్టించేలా చేసింది. కార్పొరేట్ విద్యాసంస్థగా ఎంతో పేరొందిన ఆ విద్యా సంస్థ అనంతపురంలోని 4వ బ్రాంచ్ రెసిడెన్షియల్ పాఠశాలలో బుధవారం చోటుచేసుకున్న ఈ సంఘటన విద్యాశాఖ అధికారుల ఉదాసీనతకు.. నిర్లిప్తతకు అద్దం పడుతోంది. విద్యాశాఖ అధికారులే ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు నిబంధనలు అతిక్రమించరాదని.. ఒకేసారి ఫీజు చెల్లించాలి.. 50 శాతం ఫీజు చెల్లిస్తేనే కాట్ బుకింగ్ అంటూ హుకుమ్ చేస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించి ఉంటే నిన్నటి రోజున ఆ తల్లి కంటతడి పెట్టాల్సి వచ్చేది కాదు. వాస్తవానికి ఉమ్మడి అనంతపురం జిల్లాలోని ఓ రైతు కుటుంబానికి చెందిన ఆ తల్లి తన బిడ్డను ఆ కార్పొరేట్ పాఠశాల నాలుగవ బ్రాంచ్ లో తిరిగి చేర్పించాలని వచ్చింది. అయితే రూ. 40 వేలు కాట్ బుకింగ్ కోసంచెల్లించాలని.. పుస్తకాల కోసం 9 నుంచి 12 వేలు, రూ. 3200 దోబి కోసం అదనంగా చెల్లించాలని పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ చెప్పడంతో ఆ తల్లి ఇప్పుడు పుస్తకాల ఫీజు, దోబీ ఫీజు తో పాటు మొత్తం రూ.20,000 కట్టి వెళ్తాను.. విత్తనం వేసే సమయం కావడం వల్ల బంగారు తాకట్టు పెట్టి తీసుకొచ్చిన డబ్బు ఖర్చయిపోయింది. మరో విడతలో వారం పది రోజుల్లో మరో 20 వేలు చెల్లిస్తానని.. ఆ తల్లి ఎంతో సర్ది చెప్పే ప్రయత్నం చేసింది. అయినా... కార్పొరేట్ విద్యాసంస్థ నాలుగవ బ్రాంచ్ వైస్ ప్రిన్సిపాల్ కడితే మేము చెప్పిన డబ్బు కట్టండి లేకపోతే మీ అమ్మాయిని మీ వెంటే తీసుకెళ్లండి అని చెప్పడం వారి కరకసత్వానికి... అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యానికి ప్రతీకగా నిలిచింది. అదే జిల్లా విద్యాశాఖ అధికారులు ఫీజుల కోసం తల్లిదండ్రులను ఒత్తిడి చేసే ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల భరతం పడతామని.. మరి శృతి మించితే గుర్తింపుని సైతం రద్దు చేస్తామని ఎక్కడైనా ఎప్పుడైనా ప్రకటన గాని ఒక చర్య గాని చేసి ఉంటే ఈరోజు ఆ రైతు కుటుంబానికి చెందిన మాతృమూర్తి తన కూతురి చదువు కోసం ఇంతగా కంటతడి పెడుతూ.. బ్రతిమిలాడాల్సిన అవసరం వచ్చి ఉండేది కాదేమో..!! ఇకనైనా జిల్లా విద్యాశాఖ అధికారులు ఫీజుల కోసం ఒత్తిడి చేస్తే చర్యలకు ఉపక్రమిస్తారా లేక చేష్టలుడికి చోద్యం చూస్తారా... ఇలాంటి ఎందరో విద్యార్థుల తల్లుల కన్నీటికి.. తండ్రుల మనోవేదనకు పరోక్ష కారణభూతంగా నిలుస్తారా..?



### అండగా నిలిచినందుకు ఎస్ఎఫ్ఐ కార్యదర్శి పరమేష్ కు ఆ తల్లి కృతజ్ఞతలు

అదే సమయంలో అక్కడ ఉన్న ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పరమేష్ చొరవ తీసుకొని నాలుగవ బ్రాంచ్ సిబ్బందితో గొడవపడేంత ప్రయత్నం చేసి మిగిలిన మొత్తం చెల్లించేందుకు సమయం ఇప్పించడంతో ఆ తల్లి పరమేష్ కు కృతజ్ఞతలు తెలిపింది. విద్యార్థి నాయకునిగా బాధిత తల్లికి అండగా నిలిచిన పరమేష్ చొరవ అభినందనీయం.






# నివేదికను కేంద్ర ప్రభుత్వానికి అందజేస్తాం!!

- ఇంటర్ మినిస్ట్రీ రియల్ సెంట్రల్ టీం లీడర్ రితేష్ చౌహాన్
- జిల్లాలోని మండలాల కరువు పరిస్థితిని కేంద్ర బృందానికి వివరించాం
- జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్

**రొద్దం, మేజర్ న్యూస్ :** క్షేత్రస్థాయిలో పర్యటించి, పరిశీలించి తయారు చేసిన నివేదికను కేంద్ర ప్రభుత్వానికి అందజేయడం జరుగుతుందని, ఇంటర్ మినిస్ట్రీ రియల్ సెంట్రల్ టీం లీడర్ రితేష్ చౌహాన్ గ్రామస్తులకు వివరించారు. శ్రీ సత్య సాయి జిల్లా పెనుకొండ నియోజక వర్గ పరిధిలోని రొద్దం మండలం ఆర్. కొట్టల, మరియు చెరుకూరు గ్రామ రైతులతో ఇంటర్ మినిస్టీరియల్ సెంట్రల్ టీం వేరువేరుగా ముఖాముఖి కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, పెనుగొండ సబ్ కలెక్టర్ అపూర్వ భరత్,డాక్టర్ కే పొన్ను స్వామి (డిటిఇ ఆఫ్ ఆయిల్ సీడ్స్ డెవలప్మెంట్ డైరెక్టర్, హైదరాబాద్) సునీల్ దుబే (ఎంఎంసిఎస్పి, డిపార్ట్మెంట్ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ ఫార్మర్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్, న్యూఢిల్లీ, రైతులు తదితరులు పాల్గొన్నారు. ఆయా గ్రామసభలలో ఇంటర్ మినిస్ట్రీ రియల్ సెంట్రల్ టీం లీడర్ శ్రీ రితేష్ చౌహాన్ మాట్లాడుతూరబి సంబంధించి జిల్లాను బెట్ట పరిస్థితుల జాబితాలో రొద్దం మండలంను కరువు మండలంగా ప్రకటించడం జరిగిందని తెలిపారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ఎండిపోయిన పంట పొలాలను, రైతుల అభిప్రాయాలను, ఇతర పంటలకు సంబంధించిన వివరాలను పూర్తిస్థాయిలో సేకరించి, పశుగ్రాస కొరత వలన తగ్గిన పాలు ఉత్పత్తి, ట్యాంకర్ల ద్వారా ప్రజలకు నీటి రవాణా, రబీలో సాగుకు సరఫరా చేసిన సాగునీటికి సంబంధించిన వివరాలను సేకరించి ప్రభుత్వ దృష్టికి తీసుకుని పోయి చర్చించి నష్టపరిహారం అందజేయడానికి మా టీము బృందం కృషి చేస్తుందని పేర్కొన్నారు. రొద్దం మండలంలో 503 మంది రైతులకు ఇన్పుట్ సబ్సిడీ మంజూరు కానున్నదని, దీనికి సంబంధించి ఇది వరకే జిల్లా అధికారులు రూ.65,69,260లు వ్యయము మంజూరు కొరకు సుమారు 656.92 పప్పు శనగా పంట నష్టం పై నివేదిక రూపంలో ప్రతిపాదన సమర్పించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ కేంద్రం నుండి ఇంటర్ మినిస్ట్రీయల్ సెంట్రల్ టీమ్ రబీ 2023-24 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన పంట నష్టాలు, పశువులకు గడ్డి, తాగునీటి ఇబ్బందులు, కరువు పరిస్థితులకు సంబంధించి వివరాలు పరిశీలించడానికి కేంద్ర బృందం వచ్చిందని తెలిపారు. తొలుత కొట్టాల గ్రామ పొలంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేంద్రీయ పథకాల అమలుపై సమీక్షించారు. అలాగే చెరుకూరు లోని ఆవని సేంద్రియ వ్యవసాయ వనరుల కేంద్రంలో ఏర్పాటు చేసిన రైతుల ముఖాముఖి కార్యక్రమంలో కరువు బృందం పాల్గొంది. చిన్న గూనిపల్లి గ్రామానికి చెందిన రైతు శ్రీనివాసరెడ్డి, ఆర్ కొట్టాలకు చెందిన రైతు రమేష్, చెరుకూరు గ్రామానికి చెందిన రైతు నర్సింహప్ప తదితరులు మాట్లాడుతూ రబీ సీజన్ లో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల వల్ల జరిగిన నష్టాలను అధికారుల దృష్టికి విన్నవించారు. కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యవసాయ అధికారి వైవి సుబ్బారావు జిల్లా ఉద్యానవన శాఖ అధికారి, చంద్రశేఖర్, వ్యవసాయ సహాయ సంచాలకులు పెనుకొండ మరియు మడకశిర మండల వ్యవసాయ అధికారులు గ్రామ వ్యవసాయ సహాయకులు గ్రామ సర్పంచులు, ఎంపీటీసీ గ్రామ రైతులు చెరుకూరు గ్రామం నరసింహప్ప, నరసింహారెడ్డి, సోమశేఖర్, హనుమంతరాయప్ప, దొడగట్ట గ్రామం శేషప్ప, ధర్మపాల్ నాయుడు, చిన్నమంతుడు గ్రామ హైదరాబాద్ డిటిఈ. ఆఫ్ ఆయిల్ సీడ్స్ డెవలప్మెంట్ డైరెక్టర్ డా.కె.పొన్ను స్వామి, న్యూ ఢిల్లీ ఎంఎంసిఎఫ్సి డిపార్ట్మెంట్ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ ఫార్మర్స్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ సునీల్ దూబే, రాష్ట్ర విపత్తు సంస్థల విభాగం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నాగరాజు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వై వి సుబ్బారావు, జిల్లా హార్టికల్చర్ అధికారి చంద్రశేఖర్, సిపిఓ విజయకుమార్, ఎంపీడీవో కేశవరెడ్డి, పెనుగొండ ఏడిఏ స్వయంప్రభ, ఉద్యాన శాఖ అధికారి రాంప్రసాద్, స్థానిక రైతులు మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# ఉత్తమ బోధన అందించి విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించేలా చూడాలి

### – విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ – ఎమ్మెల్యే కందికుంట

కదిరి, మేజర్ న్యూస్ : ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలు చేరేలా ఉపాధ్యాయులు విద్యను బోధించాలని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఉపాధ్యాయులకు సూచించారు. బుధవారం పట్టణంలోని వేమన బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు లియాకత్ అలీ అధ్యక్షతన విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపి కార్యక్రమాన్ని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ చేతుల మీదుగా విద్యార్థులకు అందించారు. రాష్ట్ర ప్రభుత్వం నూతన విద్యా సంవత్సరంలో ప్రతి ఏటా విద్యార్థులకు పంపిణీ చేసే పాఠ్య పుస్తకాలు అందజేస్తుంది. ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభు త్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫామ్ ఉచితంగా పంపిణీ చేస్తుందని చెప్పారు. ఉపాధ్యాయులు విద్యార్థు లకు ఉత్తమ బోధను అందించి ఉన్నత శిఖరాలకు చేరే విధంగా వారి భవిష్యత్తును తీర్చిదిద్దాలని ప్రభు త్వ బడులలో చదివే విద్యార్థులు ఈ విద్యా సంవత్సరం మంచి ఉత్తీర్ణత సాధించే విధంగా ఉపా ధ్యాయులు చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్య క్షులు డైమండ్ ఇర్ఫాన్, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీల్లో ఏజీఎస్ విద్యార్థి ప్రతిభ



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : స్థానిక నగరంలోని అఫ్లాటస్ గ్లోబల్ స్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న ఈషాసంజన అనే విద్యార్థి ఇటీవల పెద్దాపురంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి టేబుల్ -టె-న్నిస్ పోటీ-లలో ద్వితీయ బహుమతి అందుకుంది. అలాగే జూలైలో జరిగే జాతీయస్థాయి పోటీ-లకు ఎంపి-కై-, తన సత్తా చాటనుంది. విజయం సాధించిన ఈషా సంజనను అఫ్లాటస్ గ్లోబల్ పాఠశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్ సాల్మన్ రాజు ప్రత్యేకంగా అభినందించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తమ విద్యార్థి ఈషాసంజన మరిన్ని విజయాలను సాధించాలని ఆకాంక్షించారు. జరుగబోయే జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ కనపరచి అనేక బహుమతులు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు, పీఈటీలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో నూరుశాతం ప్రవేశాలకు కృషి

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ప్రభుత్వ పాఠశాలలో నూరుశాతం ప్రవేశాలకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని పాల్తూరు మెయిన్ స్కూల్ ప్రాథమిక హెడ్మాష్టర్ గొర్తి వెంకటస్వామి కోరారు. ఆరేళ్ల నుంచి 14 సంవత్సరాల వయసున్న పిల్లలు చదువుకు దూరమయ్యే పరిస్థితి లేకుండా చేయాలన్నారు. బడిబయట వున్నవారిని గుర్తించి వారికి తిరిగి ప్రవేశాలు కల్పించడం ప్రధాన బాధ్యత అన్నారు. హెడ్మాష్టర్ గొర్తి వెంకటస్వామి ఆధ్వర్యంలో బుధవారం పాల్తూరులో "నేను బడికి పోతా" కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. జూన్ 13 నుంచి జూలై 12 వరకూ నెలరోజుల పాటు పలు కార్యక్రమాలు కొనసాగుతాయని హెడ్మాష్టర్ గొర్తి వెంకటస్వామి తెలిపారు. సమన్వయ సమావేశాలు, ప్రభుత్వ బడుల్లో పిల్లలకు అందుతున్న సంక్షేమ పథకాల వివరణ గోడపత్రికలు, వివిధ మాధ్యమాల ప్రచారం, ర్యాలీలు నిర్వహించామన్నారు. పిల్లలకు ప్రభుత్వం కల్పించే సదుపాయాలను తల్లిదండ్రులకు వివరించామన్నారు. పభుత్వ ఆదేశాల మేరకు జిల్లా, మండల, గ్రామ స్థాయిలో ప్రత్యేక కమిటీలు ఏర్పడ్డాయన్నారు. గ్రామస్థాయిలో తల్లిదండ్రుల కమిటీ ఛైర్మన్ ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులు, పంచాయితీ కార్యదర్శి, సిఆర్పీ, సచివాలయ సంక్షేమాధికారి, అంగన్ వాడీ సిబ్బంది సభ్యులుగా వున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్తూరు మెయిన్ స్కూల్ టీచర్లు, విద్యార్థులు, తల్లిదండ్రులు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.




# రైతుల సంక్షేమమే టీడీపీ ప్రభుత్వ ధ్యేయం..

### – పట్టా లేని తంగేడుకుంట శోత్రియ భూముల రైతులందరికి పట్టాలు ఇస్తాం

### – ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : రైతుల సంక్షేమమే టిడి పి ప్రభుత్వ ధ్యేయమని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి రఘునాథ్ రెడ్డిలు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని తంగేడుకుంట పంచా యతీలోని 658 మంది శోత్రియ భూముల రైతులకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేరుశనగ కాయల పంపిణీ కార్యక్రమానికి విచ్చే సిన సందర్భంగా వారు మాట్లాడారు. రైతులకు నాణ్యమైన విత్తన వేరుశనగ కాయలు ప్రభుత్వం నుంచి అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రతి రైతు సకాలంలో పంటలు సాగు చేసుకుని అధిక పంట ఉత్పత్తిని సాధించా లని ఆకాంక్షించారు. రైతు బాగుంటే రాజ్యం బాగుంటుందనే నానుడి నిజం మని తెలిపారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా ఎన్నికల ముందు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు టిడిపి మేనిఫెస్టోలో కూడా రైతులను ఆదుకునేందుకు పంట పెట్టుబడి ఆర్థిక సాయం కింద ప్రతి ఏటా రూ.20 వేలు అందజేసే విధం గా మంచి పథకాన్ని తీసుకొచ్చారని దాన్ని అమలు చేసేలా టీడీపీ ప్రభుత్వం త్వరలో కార్యాచరణ ప్రణాళి కను రూపొంది స్తోంద న్నారు. భవిష్యత్తులో విపత్తులు వచ్చి వాటి వల్ల పంట నష్టాలు జరిగి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లితే అన్నదాతను ఆదుకు నేందుకు ప్రభుత్వం పంటల భీమా ను కూడా తీసుకురాను న్నట్లు తెలిపారు. కష్టాల్లో ఉన్న రైతులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అండగా ఉంటారని పేర్కొన్నారు. గత వైసిపి ప్రభుత్వం రైతుల పట్ల అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరించిందని గుర్తు చేశారు. జగన్ పాలనలో రైతు లకు కనీసం డ్రిప్, స్ప్రింకర్లు , వ్యవసాయ పరికరాలు కూడా అందించలేదని, వైసిపి ది రైతు భక్షక ప్రభుత్వమని అభివర్ణించారు. మండలంలోని తంగేడుకుంట సో త్రియ భూములు



రైతులకు రైత్వారి పట్టా లను అందించేందుకు అన్ని చర్యలు తీసు కుంటామని వారు పేర్కొన్నారు. ఈ ఖరీఫ్ సీజన్లో పుట్టపర్తి నియోజక వర్గానికి గాను 18,391 క్వింటాలు వేరుశనగ పంపిణీ చేసినట్లు తెలిపారు. తంగేడు కుంట పంచాయతీ పరిధిలోని 650 మంది రైతులకు 610 క్వింటాళ్ల వేరుశనగను పంపిణీ చేస్తామ న్నారు. రైతులకు సరిపడే విత్తన వేరుశన కాయలు ప్రభుత్వం వద్ద తగినంత నిల్వలు ఉన్నాయని, విత్తన కాయల కావాల్సిన రైతులు వ్యవసాయ యాప్ లో రిజిస్టర్ చేసుకుని ఆయా ఆర్‌బికే కేంద్రాలలో వేరుశనగ కాయలు పొంది పంటలు సాగు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పిట్ట ఓబుల్ రెడ్డి, న్యాయవాది రాజ శేఖర్, మండల టిడిపి కన్వీనర్ జయచంద్ర, చవట కృష్ణయ్య, భాస్కర్ రెడ్డి, తహసిల్దార్ ఖాజాభి, వ్యవసాయ అధికారి ఇలియాజ్, ఇతర శాఖ అధికారులు, రైతులు, టీడీపీ, జన సేన బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# 2047 నాటికి సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి నిర్మూలన

### – జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు

పుట్టపర్తి మేజర్ న్యూస్ : 2047 నాటికి పూర్తిగా సికిల్ సెల్ వ్యాధిని నిర్మించాలనే లక్ష్యంతో వైద్య అధికారులు, సిబ్బంది పని చేయాలని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు పేర్కొన్నారు.ప్రపంచ సికిల్ సెల్ డే" దినోత్సవ సందర్భంగా బుధవారం కలెక్టర్ కార్యాలయ ఆవరణలో జిల్లా వైద్యశాఖ అర్బన్ హెల్త్ సెంటర్ , జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సికిల్ సెల్ వ్యాధిపై అవగాహన కార్యక్రమాలపై ర్యాలీ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ర్యాలీకి సంబంధించిన జెండా ఊపి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో దేశవ్యాప్తంగా సికిల్ సెల్ ప్రభావిత గిరిజన ప్రాంతాల్లో 0-40 ఏళ్ళ మధ్య వయస్సు ఉన్న వారికి అవగాహన కల్పించడం, నిర్ధారణ పరీక్షలు, కౌన్సిలింగ్ నిర్వహించడమే సికిల్ సెల్ ఎనీమియా నిర్మూలన మిషన్ ప్రధాన ఉద్దేశమన్నారు. సికిల్ సెల్ వ్యాధి గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రపంచవ్యాప్తంగా జూన్ 19న ప్రపంచ సికిల్ సెల్ అవేర్‌నెస్ డే ని పాటిస్తున్నారని తెలిపారు. ఇందులో భాగంగా గిరిజన తెగలలో సంభవించే సికెల్ సెల్ వ్యాధిని నిరోధించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. హిమోగ్లోబిన్ తక్కువ ఉన్న వాళ్లకి ఈ వ్యాధి వస్తుందన్నారు. దీనిని నిరోధించేందుకు గిరిజనులకు స్క్రీనింగ్ టెస్టులు ప్రారంభించామని, ఇప్పటికే మొదటి దశ పరీక్షలు పూర్తయ్యాయని తెలిపారు. తల్లిదండ్రులలో ఎవరైనా ఈ లోపభూయిష్ట జన్యువును పొందినపుడు సదరు వ్యక్తి వ్యాధి యొక్క వాహకంగా మారవచ్చని వివరించారు. సికిల్ సెల్ ఎనీమియాను



సకాలంలో నిర్ధారించడం వల్ల, చికిత్సను వెంటనే ప్రారంభించడానికి సహాయపడుతుందన్నారు. సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి తీవ్రంగా మారకుండా నిరోధించడమే ఉత్తమమైన మార్గమని కలెక్టర్ స్పష్టం చేశారు. సికెల్ సెల్ నిర్ధారణ పరీక్ష లు మీ ప్రాంతంలో పిహెచ్‌సి నందు ఒక చుక్క రక్త పరీక్షతో వెను వెంటనే నిర్ధారణ జరుగుతుందని తెలిపారు. ఎవరైనా పరీక్షలు చేసుకోవాలంటే 0-40 సంవత్సరాల వయసులో ఉన్న వారు పరీక్షించుకోవాలన్నారు. సికిల్ సెల్ అనీమియా చికిత్స రోగనిర్ధారణ అయిన వారికి హైడ్రాక్సీ యూరియా అనే మాత్రలతో పాటు పోలిక్ ఆసిడ్ మాత్రలు ఇవ్వడం జరుగుతుం దని తెలిపారు. అత్యవసరమైతే రక్తం ఎక్కించుకోవలసి వస్తుంది. రోగం యొక్క స్థాయిని బట్టి ఎముక మజ్జ మార్పబడుతుందని తెలిపారు. కలెక్టరేట్ నుండి ర్యాలీ ఏనుములపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వరకు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి మంజువాణి, గిరిజన సంక్షేమ అధికారి మోహన్ రావు, మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్‌కు గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల నివాళి

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ఆర్డీటి వ్యవస్థాపకుడు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ 15వ వర్ధంతిని బుధవారం నగరంలోని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో కార్యదర్శి రమ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయ ఆవరణంలో విన్సెంట్ ఫెర్రర్ విగ్రహానికి సంస్థ కార్యదర్శి, గ్రంధాలయ ఉద్యోగులు, సిబ్బందికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రంధాలయ సంస్థ కార్యదర్శి రమ మాట్లాడుతూ జిల్లాలో పేదరిక నిర్మూలన, పేద విద్యార్థులకు విద్య, వైద్యం అందించారని కొనియడారు. గ్రంధాలయాల అభివృద్ధికి ఆర్డీటి సంస్థ సహకారం అందించిందని ఆమె కొనియాడారు. ఈ కార్యక్ర మంలో సంస్థ సిబ్బంది సీ ఇంతి యాజ్ అహ్మద్, రామంజినమ్మ, హేమ మాలిని, శ్రీవిజయ, నాగమణి, సరస్వతమ్మ, ఉజ్జినేశ్వరి, గంగాధర్ పాల్గొన్నారు.



## సీట్ల కోసం డిసివో కార్యాలయానికి పంపవద్దు

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో ఎక్కడ కూడా 6-10 తరగతుల ఖాళీ సీట్లు లేవని, గతంలోనే పరిమితికి మించి సీట్లు భర్తీ చేసారని, ఇప్పుడు ఖాళీలు లేవని ఉమ్మడి జిల్లా సమన్వయ అధికారి ఏ.మురళీకృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలల ప్రిన్సిపల్స్,స్కూల్ సిబ్బంది ఎవరూ కూడా సీట్ల కోసం విద్యార్థుల తల్లితండ్రులను జిల్లా కేంద్ర కార్యాలయానికి పంపవద్దని తెలియజేశారు. ఇప్పటికే 5 వ తరగతి, ఇంటర్మీడియెట్ ప్రవేశాలు పూర్తయాయన్నారు. ఒక ఈ తరగతులల్లో సీట్లు ఖాళీ ఏర్పడితే మరలా మెరిట్ ప్రకారం భర్తీ చేస్తామని ఉమ్మడి జిల్లా సమన్వయ అధికారి తెలిపారు.

# దివ్యాంగ దంపతులకు ముద్ర రుణం మంజూరు

**-సంస్కృతి స్వచ్ఛంద సంస్థ ద్వారా మంజూరు పత్రం అందజేసిన మంత్రి సత్య కుమార్ యాదవ్**



**ధర్మవరం మేజర్ న్యూస్** ధర్మవరం కు చెందిన దివ్యాంగ దంపతులు నారాయణస్వామి, లక్ష్మి లకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ రూ.50 వేలు ముద్ర రుణం మంజూరు చేయించారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజా ప్రతినిధులు, అధికారుల చుట్టూ కాళ్లరిగేలా తిరిగినా తనకు సహాయం చేయలేదని సామాజిక మాధ్యమాల ద్వారా తన ఆవేదనను వెళ్ళగక్కిన సంగతి తెలిసిందే. వీరి మనోవేదనను గుర్తించిన సంస్కృతి సేవా సంస్థ కార్యదర్శి ఒంటేరు శ్రీనివాసులరెడ్డి ఈ దివ్యాంగుల సమస్యను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మంగళవారం ధర్మవరం పర్యటనకు వచ్చిన సత్య కుమార్ యాదవ్ సంస్కృతి స్వచ్ఛంద సంస్థ ద్వారా దివ్యాంగుడు నారాయణస్వామికి ద్విచక్ర వాహనం అందజేశారు. ఈ కుటుంబం ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి బ్యాంక్ ఆఫ్ బరోడా ద్వారా రూ. 50 వేలు ముద్ర రుణాన్ని కూడా మంజూరు చేయించారు. సంస్కృతి స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి బ్యాంకు రుణానికి సంబంధించిన మంజూరు పత్రాన్ని దివ్యాంగ దంపతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా సంస్కృతి స్వచ్ఛంద సంస్థ ద్వారా సత్య కుమార్ యాదవ్ గారు ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేశారని, ఎందరో అభాగ్యులు , అనాధలు, నిరుపేదలకు వెన్నుదన్నుగా నిలిచారన్నారు. సేవా కార్యక్రమాల్లో ఎప్పుడూ ముందుండే వ్యక్తి ఇప్పుడు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా నియమితులవడం ఎంతో సంతోషకరమని, ప్రభుత్వ సహకారంతో ఆయన ఈ సేవా కార్యక్రమాలను మరింతగా విస్తరిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఘనంగా ఛత్రపతి శివాజీ పట్టాభిషేకం వేడుకలు

**- వక్త విభాగ ప్రచారంకు వివేకానంద**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్** : హిందూ సామ్రాజ్య దినోత్సవం, చత్రపతి శివాజీ మహారాజ్ పట్టాభిషేకం వేడుకలు పట్టణంలోని సంజయ్ నగర్లో గల ఈఎస్సార్ పురపాలక బాలికల ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో అత్యంత వైభవంగా ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి విభాగ ప్రచార ప్రముక్ వివేకానంద ముఖ్యఅతిథిగా విచ్చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ హిందూ సామ్రాజ్య దినోత్సవం శివాజీ యొక్క పట్టాభిషేకం యొక్క వివరాలను వారు సంపూర్ణంగా తెలియజేశారు. శివాజీ హిందువుల పౌరుష పరాక్రమాలను లోకానికి వెల్లడించాడని, శివాజీ పట్టాభిషేకం అయిన రోజునే హిందూ సామ్రాజ్య దినోత్సవం గా నేడు మనమందరము జరుపుకోవడం నిజంగా సంతోషించేదగ్గ విషయము అని తెలిపారు. జూన్ 1674లో శివాజీ పట్టాభిషేక్తుడైనడని తెలిపారు. ఈ ఘటన భారతదేశంలో హైందవి స్వరాజ్యానికి నాంది పలికిందని తెలిపారు. మిద్ద తంత్రాలలో మాత్రమే కాకుండా పరిపాలన విధానంలో కూడా శివాజీ భారతదేశ రాజులలో అగ్రగన్యుడు అని తెలిపారు. ప్రజల కోసమే ప్రభువు అన్న సూత్రాన్ని కచ్చితంగా పాటించి, వ్యక్తిగత విలాసాలకు ఎటువంటి ఖర్చు చేయక ప్రజల సంక్షేమం కోసమే పాటుపడిన మహా వ్యక్తి శివాజీ అని తెలిపారు. అప్పట్లో శివాజీ తన సామ్రాజ్యంలోని అన్ని మతాలను సమానంగా చూసేవాడని హిందూ దేవాలయాలతో పాటు ఎన్నో మసీదులు కూడా కట్టించారని తెలిపారు. శివాజీ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని, భారతదేశ అభివృద్ధికి పాటు పడాల్సిన అవసరం ప్రతి ఒక్కరి పైన ఉందని తెలిపారు. ఆర్ఎస్ఎస్ స్వయం సేవకులు, ప్రముఖులు, విశ్వహిందూ పరిషత్, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## ఆ...ఖాకీ..

# వైసీపీ జాకి

**-పోలీస్ స్టేషనా? బర్త్ డే ఫంక్షన్ హాలా?**

**-వైసీపీ నాయకులతో కలిసి స్టేషన్లో సంబరాలు**

**-మంత్రి అలా వెళ్ళగానే ' ఛీ ' ఐ నిర్వాహకం**

**-బత్తలపల్లి పోలీస్ స్టేషన్లో ఆలస్యంగావెలుగు చూసిన వైనం**

**ధర్మవరం మేజర్ న్యూస్** ఆయన బాధ్యత కలిగిన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా.... పనిచేయాల్సింది పోయి.... కులమతాలకు రాజకీయ పార్టీలకు వత్తాసు పలుకుతున్నారు. పొలిటికల్ హీట్ ను తగ్గించాల్సింది పోయి బత్తలపల్లి లాంటి సెన్సిటీవ్ మండల కేంద్రంలో రాజకీయ వైరానికి కేంద్ర బిందువుగా మారుతున్నారు. అందుకు ఏకంగా పోలీసేస్టేషన్ నే అడ్డాగా చేసుకున్నారు.తన పుట్టిన రోజు సందర్బంగా వైసీపీ నాయకులను నేరుగా పోలీస్ స్టేషన్ కే ఆహ్వానించి సంబరాలు జరుపుకున్నారు. జిల్లా నూతన మంత్రి సత్యకుమార్యాదవ్ అలా బయలుదేరి వెళ్లారో లేదో ఈ ఖాకీ సారు వైసీపీ నేతలతో కలిసి పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది.

-ఆ ఖాకీ సారు.... నీలి పార్టీతో మమేకమై పోయారు. వృత్తికంటే ఆనీలి పార్టీనే సర్వశ్వంఅనుకున్నట్టుంది. తన నిర్వాహకం వల్ల ఖాకీ చొక్కాకే కలంకం తీసుకువచ్చారు. ఆ పోలీసే స్టేషన్నే కొన్ని నెలలుగా నీలి పారీగా మార్చడం పట్ల ఇప్పటికి ఆ అధికారిపై తీవ్ర విమర్శలు గుప్పిస్తూనే ఉన్నారు. చింతచచ్చిన పులుపు శావదన్నట్టు వైసీపీ ఘోరంగా ఓడిపోయి వైసీపీ మాయలో పడిన ఆపోలీసు అధికారికి అధి తెలియనట్టుందేమో. జిల్లా మంత్రి సత్యకుమార్యాదవ్ తొలిసారిగా ఆయన పరిదిలోనే పర్యటన కొనసాగించారు. తన పరిదిలోని తన పర్యటన అలా పూర్తి అయిందో లేదో ఏకంగా పోలీసు స్టేషన్లోనే వైసీపీ నాయకులతో కలిసి సంబరాల్లో మునిగితేలారు. మంగళవారం పోలీసు స్టేషన్లోనే ఆ పోలీసు అధికారి జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఆ వేడుకలను అత్యంత బారీగా నిర్వహించడం పట్ల ఆ సర్కిల్ పరిధిలో తీవ్ర విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. ఈ సంబరాల్లో అవినీతి ఊబిలో కూరుకుపోయిన ఓ రైటర్ కీలక పాత్ర పోషించినట్టు తెలుస్తోంది. ఈ పోలీసు అధికారి వ్యవహరించిన తీరు తోటి శాఖ అధికారులతో పాటు ప్రజలను సైతం నివ్వెరపోయేలా చేసింది.రాజకీయ కక్షలకు ఆజ్యం పోస్తున్న ఆ అదికారిపై చర్యలు తీసుకోవాల్సిన అసవరం ఎంతైనా ఉందని పలువురు అభిప్రాయం వ్యకం చేస్తున్నారు.



## పంటల దశలను బట్టి

# ద్రవ జీవామృతం వినియోగించాలి

**- ఉమ్మడి జిల్లా ప్రకృతి వ్యవసాయ అధికారి లక్ష్మా నాయక్**



**బత్తలపల్లి మేజర్ న్యూస్ :** సాగు చేసిన పంటలు దశలను బట్టి జీవామృతం వినియోగిస్తే అధిక దిగుబడులు పొందవచ్చని జిల్లా ప్రకృతి వ్యవసాయ అధికారి లక్ష్మానాయక్ సూచించారు. క్షేత్రస్థాయి సిబ్బందికి ప్రకృతి వ్యవసాయంపై పంటలు సాగు విధానంపై 10 రోజుల నుంచి మండల పరిధిలోని గంటాపురం, రాఘవంపల్లి గ్రామాలలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం ముగింపు కార్యక్రమం కావడంతో జాంబియా దేశానికి చెందిన 16 మంది బృంద సభ్యులతో కలసి జీవామృతం తయారు విధానం పై వారికి చూపించారు అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో రైతులు విషపూరితమైన మందులు వాడకుండా వ్యవసాయాన్ని జీవామృతం ద్వారా సాగు సాగు చేస్తే వాటిలో వచ్చే దిగుబడి ద్వారా ఆరోగ్యాన్ని పొందవచ్చున్నారు. పంటసాగు విధానంపై మార్పులు తీసుకువచ్చే రైతులకు లాభాలు చేగులుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారిని సుకన్య, నరసింహులు, రాధమ్మ, పార్వతి, ఎల్లప్ప, నాగేంద్రమ్మ, గంగమ్మ, రాణి, లీలావతి, అశ్వని, ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అందుబాటులో కంది విత్తనాలు..

**- మండల వ్యవసాయ అధికారి ముస్తఫా**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రైతులకు కంది విత్తనాలను అందుబాటులో ఉంచడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి ముస్తఫా తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఇంతవరకు 4139 మంది రైతులకు గాను 3800 కుంటాల వేరుశనగలు పంపిణీ చేయడం జరిగింది అన్నారు. అదేవిధంగా కందులు అవసరమైన రైతులు రైతు భరోసా కేంద్రాలలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు. నాలుగు కేజీల ప్యాకెట్లు అందుబాటులో కలవని, సబ్సిడీ ధరపోను రైతులు 392 రూపాయలు ప్యాకెట్ కు చెల్లించాలని తెలిపారు. కావున ఇటువంటి అవకాశాన్ని మండల రైతులు సద్వినియోగం చేసుకొని, కంది పంటలు అధిక దిగుబడిని సాధించాలని తెలిపారు.

# అతిధి ఉపాధ్యాయులను కాంట్రాక్ట్ పద్ధతిలోకి మార్చండి

**-ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మకు వినతి పత్రాన్ని అందజేసిన నసనకోట గెస్ట్ టీచర్స్..**



**రామగిరి మేజర్ న్యూస్:** అతిథి ఉపాధ్యాయులందరినీ కాంట్రాక్ట్ చేయాలని రామగిరి మండలంలోని నసనకోట మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల అతిథి ఉపాధ్యాయులు బుధవారం ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మకు వినతి పత్రాన్ని అందజేశారు. అతిథి ఉపాధ్యాయులు మాట్లాడుతూ రాష్ట్రంలో 1100 మంది అతిథి ఉపాధ్యాయులుగా పని చేస్తున్నారని వీరంతా గత కొన్ని సంవత్సరాల నుంచి పనిచేస్తున్నారని కావున మాకు ఉద్యోగ భద్రతను కల్పించి సీఆర్టీలుగా తెలిపారు కన్వర్ట్ చేయాలని వినతి పత్రాన్ని అందజేసినట్టు తెలిపారు. ఈ విషయానికి ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ సానుకూలంగా స్పందించి మీ విషయాలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్తానని ఆమె హామీ ఇచ్చారు. అలాగే పరిటాల సునీతమ్మకు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# మంత్రి సవితమ్మను కలిసిన తెదేపా నాయకులు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** బిసి వెల్ఫేర్ శాఖ మంత్రి సవితమ్మను గోరంట్ల తేదేపా నాయకులు కలిశారు. ఇటీవల రాష్ట్ర నూనత మంత్రి వర్గంలో బిసి వెల్ఫేర్ శాఖ మంత్రిగా బాద్యతలు చేపట్టడంతో గోరంట్లకు చెందిన మైనార్టీ నాయకులు అజమతుల్లా, తేదేపా నాయకులు దేవర ఉమా శంకర్లు మంత్రి కార్యాలయంలో కలిసి పుష్పాగుచ్చాలు అందజేసి అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తు కాలంలో సవితమ్మ మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని, ఆమె సారధ్యంలో పెనుకొండ మరింత అభివృద్ది చెందాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.

# రోడ్డు కోసం డిప్యూటీ తహసిల్దార్‌కు వినతి



నల్లమాడ, మేజర్ న్యూస్ : నల్లమాడ మండలం కుటాలపల్లికి గ్రామాని కి చెందిన రైతులు ఇటీవల గ్రీన్ ఫీల్డ్ హైవేకి రోడ్డు మార్గం కోసం భూమి కోల్పోయిన సంగతి విధితమే. అయితే రోడ్డు మార్గం ఏర్పాటు చేస్తున్నందు కు ఇక్కడ నుంచి అవ తల వైపు వెళ్లడానికి రోడ్డు మార్గం లేకపో వడంతో బుధవారం ఇన్చార్జి తాసిల్దార్ దేవేందర్ నాయక్ కు గ్రామస్తులు, తెలుగు దేశం పార్టీ నాయకులు వినతి పత్రం అంద జేశారు వారు మాట్లా డుతూ వ్యవసాయమే జీవనాధారంగా బతుకుతున్నామని అందు కోసం మా గ్రామం నుంచి అవతలి వైపు రోడ్డుకు భూములు ఉన్నాయని, వ్యవ సాయం చేయాలంటే గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు దాటుకుని అవతలకు వెళ్లాలన్నారు. దీంతో గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు ఏర్పాటు కావడం చేత యువతల వైపు నుంచి అవతల వైపుకు వెళ్లడానికి దారి లేదని ఇదిఅధికారులు గుర్తించి ఉన్నతాధికా రులుకు ఉన్నతా ధికారులకు మా గ్రామ సమస్యను విన్నవించి తమకు రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరారు. రోడ్డుకు అటు వైపు రైతులకు సంబంధిం చిన విలువైన భూములు చాలా ఉన్నా యని, 2 వేల ఎకరాలు వ్యవసాయం పొలాలు ఉన్నాయని తెలిపారు. పొలం పనులకు వెళ్లేందుకు టూ వీలర్స్ గాని ట్రాక్టర్స్ గాని వెళ్లడానికి వీలు లేదని పేర్కొన్నారు. డిప్యూటీ దేవేందర్ నాయక్ స్పందిస్తూ రైతుల సమస్యల కోసం ఉన్నతాధికారులకు తెలి యజేసి సమస్య పరిష్కార కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు, మారాల చెన్నారెడ్డి, కుటాలపల్లి గ్రామ స్తులు రాజారెడ్డి, మాధవరెడ్డి, దామోదర్ రెడ్డి, గంగరాజు, చంద్రనా యక్ , సేవే నాయ క్ ,పుల్లారెడ్డి ,శ్రీరాములు నాయక్ , కేశవ రెడ్డి ,పెద్ద కేశవరెడ్డి, లక్ష్మయ్య, చంద్రా రెడ్డి ,శ్రీరాములు, జె నాగభూషణం, శ్రీనివా స్ రెడ్డి, బొజ్జ నాయ క్ ,రామచంద్రనాయక్, శివనాదం, చంద్ర రామిరెడ్డి, ఆదినారా యణ, శంకర్ రెడ్డి, రామచంద్రారెడ్డి, రాజు నాయక్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ దినోత్సవం



కదిరి, మేజర్ న్యూస్ : పట్టణంలోని జడలయ్య మఠం మెర్జింగ్ గ్రాడ్యుయేషన్ దినోత్స వాన్ని సిడిపిఓ రాధిక ఆధ్వర్యంలో బుధవారం సూపర్వైజర్ మమత అధ్య క్షతన నిర్వహించారు. మెర్జింగ్ అంగన్వాడి కేంద్రం పరిధిలో ఐదు మంది చిన్నారులకు గ్రాడ్యుయేషన్ పట్టాను సూపర్వైజర్ మమత అందజేశారు. అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు విద్యను బోధించి ఐదు సంవత్సరాల పిల్లలకు ఈ పట్టాను అందజేసి పాఠశాలల్లో చేర్పించడం జరుగుతుందని సూపర్వైజర్ వివరించారు. సూపర్వైజర్ మమత మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల ద్వారా మరింతగా విద్యను చిన్నారులకు అందిస్తామని తెలిపారు. ఈ విద్య చిన్నారులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు రెడ్డి సరిత, సుమలత, సుజాత, సిబ్బంది, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ విద్య చిన్నారులకు ఉపయోగకరం

## - చిన్నారులకు గ్రాడ్యుయేషన్ పట్టా అందజేత

కదిరి, మేజర్ న్యూస్ : అంగన్వాడి కేంద్రాల ద్వారా ఐదు సంవత్స రాలలోపు చిన్నారులకు అంగన్వాడీ మేర్జింగ్ సెంటర్ల ద్వారా అందిస్తున్న విద్య చిన్నారులకు ఎంతో ఉపయోగ కరమని ఐసిడిఎస్ సూపర్వైజర్ మమతా పేర్కొన్నారు. సిడిపిఓ రాధిక ఆదేశాల మేరకు బుధవారం పట్టణం లోని నిజాంవలి కాలనీ లో ఉన్న అంగన్వాడి కేంద్రం -2 నందు గ్రాడ్యుయేషన్ డే నో నిర్వహించారు. అంగన్వాడీ సెంటర్ పరిధిలోని ఐదు మంది చిన్నారులకు గ్రాడ్యుయేషన్ పట్టాను చిన్నారులకు అందజేశారు. అంగన్వాడి విద్యను పూర్తి చేసుకున్న విద్యార్థులు పాఠశాలలో చేర్పించడం జరుగుతుందని వివరించారు. విద్యార్థులు నేర్చుకున్న విద్య పాఠశాల విద్యకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని తెలియ జేశారు. సందర్భంగా నే చిన్నారులకు అంగన్వాడి కేంద్రాల ద్వారా అందజేస్తున్న పౌష్టికాహారం, సైతం సద్వినియోగం చేసుకోవాలని తల్లులకు సూచించారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు అనిత, హేమ, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.




# ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో జనసేన నాయకుల పూజలు

## - 101 కొబ్బరి కాయలు కొట్టిన జనసేన నాయకులు



కదిరి, మేజర్ న్యూస్ : జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రిగా, పంచాయితీ రాజ్ , గ్రామీణాభివృద్ధి, పర్యావరణ, అటవీ, శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రిగా బాధ్యతలను స్వీకరిస్తున్న సంద ర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. కదిరి జన సేన పార్టీ ఇంచార్జీ భైరవ ప్రసాద్ ఆధ్వ ర్యంలో ఖాద్రి లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్కి ఆశీస్సులు కలగాలని ఆలయా లంలో స్వామి వారికి ప్రత్యేక పూజ నిర్వ హించి 101 కొబ్బరి కాయలు కొట్టడం జరిగిందని జనసేన ఇన్చార్జ్ భైరవ ప్రసాద్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీల కుండా తెలుగు దేశం, భారతీయ జనతా పార్టీ, జన సేన పార్టీలు ఉమ్మడిగా ఈ నియం త పాలనకు స్వస్తి పలుకుతూ మూడు పార్టీలు కూటమి అభ్యర్థులను ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రజలు అభివృ ద్ధికి పట్టం కడుతూ 164 స్థానాల్లో గెలు పును అందించారు. రాష్ట్ర ప్రజల నమ్మకాన్ని, విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు, భారత దేశ ప్రధానిగా నరేంద్ర మోడీ, ఉప ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధికి కృషి చేస్తారని ఆశిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురం జిల్లా కార్యనిర్వహణ కమిటీ సభ్యులు, కదిరి పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మణ కుటాల,ఐటి వింగ్ కోఆర్డినేటర్ రాజేంద్ర ప్రసాద్,ప్రధాన కార్యదర్శులు వానిల్లి అంజిబాబు, గుంతా ప్రతాప్ , కార్యదర్శులు ఈటి లోకేష్ , నంది శెట్టి బాబు,అక్బర్, రాజ, అరవింద్ , రఘు , వంశి, మధు, అంజి,అశోక్ తదితర జనసైనికులు పాల్గొన్నారు.

# ఘనంగా జనసేన నాయకుల సంబరాలు

## - డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం



తనకల్లు, మేజర్ న్యూస్ : సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జనసేన బీజేపీ కూట మిలో భాగంగా తెలు గుదేశం పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా అఖండ విజయం సాధించి అందులో జనసేన పార్టీ 100 శాతం గెలుపొంది సాధించిన పవన్ కళ్యాణ్ ఉపము ఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు స్వీక రిస్తున్న సందర్భంగా మండల పరిధిలోని కొక్కంటి క్రాస్ లో నియోజకవర్గ జనసేన నాయకుడు కొట్టి అశ్వత్ కుమార్, మండల కన్వీనర్ కేవి రమణలతో పాటు జనసేన నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు జరుపు కున్నారు. ముందుగా నల్లగుట్లపల్లి లో మారెమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం కొక్కంటి క్రాస్‌లో పవన్ కళ్యాణ్ చిత్ర పటానికి పలాభిషేకంతోపాటు భారీ కేకును కట్ కట్ చేసి స్వీట్లు పంచి అభిమానాన్ని చాటుకున్నారు. జనసేన నాయకులు కొట్టి అశ్వర్తకుమార్, కేవి రమణ మాట్లా డుతూ రాష్ట్రంలో జన సేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ కు తెలుగుదేశం పార్టీ కూటమిలో భాగంగా ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్గంలో స్థానం కల్పించడం చాలా గర్వించదగ్గ విషయం అన్నారు. దశాబ్దాల కాలం నుండి కాపులు ఎదురుచూస్తున్న కలలు సహకారమ య్యేందుకు తెలుగుదేశం పార్టీ అధ్య క్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కాపులకు సముచిత స్థానం కల్పించడం సంతో షించ దగ్గ విషయము అన్నారు. అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచన లను పాటిస్తూ మా నాయకుడు నేడు ఆంధ్రప్రదేశ్ సచివాల యంలో ప్రమాణ స్వీకా రం చేసిన సందర్భంగా ఇవే మా ప్రత్యేక ధన్య వాదాలు తెలియ జేశా రు. రాబోయే రోజుల్లో కూటమి ఆధ్వర్యంలో ఆంధ్ర రాష్ట్రానికి మంచి భవిష్యత్తు ఇవ్వాలని మేము మన సారా కోరుకుంటు న్నా మన్నారు.ఈ కార్య క్రమంలో మండల కన్వి నర్ కేవీ రమణ, కొట్టి అశ్వర్థకుమార్, కొట్టి అనిల్ కుమార్ రాయ ల్, కొట్టి కిషోర్, కొట్టి శ్రావణ్ కుమార్, కొట్టి రాజశేఖర్, ఎంపీటీసీ అమర్ కార్తికేయ, సంకు వినయ్, కిరణ్, లక్ష్మన్న, వెంకటేష్, టిడిపి మండల కన్వీ నర్ తొట్లి రెడ్డిశేఖర్ రెడ్డి, పీజీ మల్లికార్జున, సోంపాల్యం నాగ భూషణ, బొంతలపల్లి మాజీ జడ్పిటిసి రవీం దర్ రెడ్డి, జనసేన నాయకులు ఫయాజ్, ఉపాధ్యక్షులు శ్రీని వాస్, రమేష్ నాయక్, అనిల్,శ్రవణ్, కాలేషా, ముని కుమార్, వేమ నారాయణ,సత్తి, రెడ్డి రాయల్, మహేష్, కిషోర్ కుమార్, రాజు, మా భాష సులేమాన్ ఖాసీం వేణుగోపాల్ లక్ష్మన్న, శంకర్ నారా యణ, సునీల్, వెంకటే ష్, శ్రీనాథ్, బాలాజీ, వెంకటనారాయణ, శ్రీనివాసులు, నాగ రాజు, వేమనారా యణ, మనీ, గంగులప్ప, మహేష్, కుళ్లాయప్ప, రమణ తదితరులు పాల్గొన్నారు.

# ఫాదర్ ఫెర్రర్‌కు అనంతపురం జిల్లా రుణపడి ఉంటుంది

## - కలెక్టర్ కార్యాలయం వద్ద ఫెర్రర్ విగ్రహానికి ఘనంగా నివాళులు..

## - పేద ప్రజల కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : పేద ప్రజల అభ్యున్నతి కోసం అను నిత్యం తపించిన ఫాదర్ ఫెర్రర్ కి అనంతపురం జిల్లా రుణపడి ఉంటుందని.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఫాదర్ ఫెర్రర్ 15వ వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కలెక్టర్ కార్యాలయం వద్ద ఉన్న ఫెర్రర్ విగ్రహానికి దగ్గుపాటి ప్రసాద్ తో పాటు ఇతర టీడీపీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజల కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. నిరుపేద ప్రజలకు సేవలు అందించే విధంగా ఆర్డిటి సంస్థను ఫాదర్ ఫెర్రర్ నెలకొల్పారన్నారు. పేదల విద్య, వైద్యం కోసం ఆయన ఎంతో శ్రమించారన్నారు. వారి వలన లబ్ధి పొందిన కుటుంబాలు ఆర్థికంగా స్థిరపడ్డాయన్నారు. ఫాదర్ ఫెర్రర్ భౌతికంగా లేకపోయినా.. ఆ సేవలు కొనసాగుతున్నా ఆయన కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి, పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కూచి హరి, తెలుగుయువత నాయకుడు లింగారెడ్డి, టిఎన్టియుసి జిల్లా అధ్యక్షుడు పోతుల లక్ష్మీ నరసింహులు, తెలుగుదేశం పార్టీ నాయకులు నెట్టెం బాలకృష్ణ, వెంకటేశ్వర రెడ్డి, చేపల హరి, గూడిపూటి సురేష్ చౌదరి, ఓంకార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సికిల్ సెల్ యూనియన్ వ్యాధి నిర్మూలన జరిగేలా కృషి చేయాలి

## – జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : 2047 నాటికి సికిల్ సెల్ యూనియన్ వ్యాధి నిర్మూలన భారతదేశలో జరిగేలా ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ వినోద్‌కుమర్ సూచించారు. బుధవారం నగరంలోని నవోదయ కాలనీ ఉన్న ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన వరల్డ్ స్కిల్ సెల్ డే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి అమ్మాయికి రక్త పరీక్ష సికిల్ సెల్ వ్యాధి పరీక్షలు తరచుగా చేపట్టాలని సూచించారు. 2047 నాటికి సైకిల్ సెల్ యూనియన్ వ్యాధి నిర్మూలన భారతదేశలో జరిగేలా తమ వంతు కృషి చేయాలని ప్రతి ఒక్కరికి సూచించారు. ఇలాంటి కార్యక్రమాలను తరచుగా వైద్య బృందం అధికారులు ఏర్పాటు చేయాలని తెలియజేశారు. గతంలో తాను గిరిజన ప్రాంతాలలో పనిచేయడం జరిగిందని, ఆ ప్రాంతాలలో పిల్లలు చదివించేందుకు వారి తల్లిదండ్రులు ఆసక్తి చూపేవారు కాదని, అలాకాకుండా ప్రతి ఒక్కరూ గిరిజన ప్రాంతాలకు చెందిన ఆడపిల్లలను మగ పిల్లలకు ధీటుగా చదివించాలని, వారు ఆసక్తి ఉన్న రంగంలో అభివృద్ధి చెందుటకు మనమంతా కృషి చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ హాస్టల్ లో బాగా చదివితే వారిని చూసి మిగతా తల్లిదండ్రులు వారి పిల్లలను బడికి పంపించేందుకు ఆసక్తి చూపాలన్నారు. గురుకుల పాఠశాలలో చదివిన ప్రతి అమ్మాయి ఒక టీచర్ గాను, ఒక సాఫ్ట్ వేర్ ఉద్యోగిగా, కలెక్టర్లు గాను చూడాలన్నది నా కోరిక అన్నారు. ఈ సందర్భంగా పిల్లలకు మీరు ఏ ఉద్యోగం సాధించాలన్నా, ఏం చేయాలన్నా భారతదేశ పౌరుడిగా క్రమశిక్షణతో మెలగాలన్నారు. ఈ సందర్భంగా హాస్టల్ కి కావాల్సిన టాయిలెట్స్, వాటర్ హీటర్ ప్లాంట్ కావాలని ప్రిన్సిపల్ పార్వతి కోరారు. వాటిని త్వరితగతిన ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. నేను కూడా బెంగళూరు నందు హాస్టల్లో డాక్టర్ గా చదివానని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా హాస్టల్ వంటగదిని, కూరగాయలు, క్లాస్ రూమ్స్, త్రాగునీరు ప్లాంట్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. సిబ్బంది యొక్క వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మహేంద్ర నాథ్ పప్పూరు మెడికల్ ఆఫీసర్ సికిల్ సెల్ ఎమోనియా వ్యాధి నిర్మూలన చేపట్టవలసిన జాగ్రత్తలు వాటికి సంబంధించిన రక్త పరీక్షలు మరియు మేనరికం వివాహాలు చేసుకునేవారు ఈ పరీక్షలను చేయించు కోవాలని పిల్లలకు, ఏఎన్ఎం, విద్యార్థులకు, తల్లిదండ్రులకు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ పార్వతి మాట్లాడుతూ హాస్టల్ లో పిల్లలను చాలా శ్రద్ధగా చూసుకుంటాము, వారి ఆరోగ్యం పట్ల తీసుకుంటున్న జాగ్రత్తలు వివరించారు. హాస్టల్ లో టాయిలెట్స్ మరికొన్ని కావాలని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అంతేకాకుండా గతంలో తీసుకున్న ఆహారము కంటే చిక్కీలు తీసుకున్న తర్వాత వారిలో రక్తహీనత పెరిగిందని తెలియజేశారు. చలికాలంలో వాటర్ హీటర్ అవసరమంటుందని కోరారు. ఈ కార్యక్రమంలో అనంతపురంకు చెందిన ఏఎన్ఎం సుశీలమ్మ మాట్లాడుతూ పిల్లలకు గురువారం ఐరన్ టాబ్లెట్స్ వాడాలి సరైన ఆహారం తీసుకోవాలని, శరీరక పరిశుభ్రత పాటించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిటిడబ్ల్యూఓ రామాంజనేయులు, బీసీ వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, డాక్టర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు, పిల్లలు, అధికారులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
పెనుకొండ ఇన్‌చార్జ్, పెనుకొండ టౌన్,
పెనుకొండ రూరల్, పరిగి, చెన్నె కొత్తపల్లి,
యల్లనూరు, పుట్లూరు, యాడికి
పెద్దపప్పూరు, నార్పల, అమడగూరు

# మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని కలసిన ఆలూరు దంపతులు..



గార్లదిన్నె మేజర్ న్యూస్ : రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని సింగనమల నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, ఆలూరు సాంబ శివరెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. మంగళ వారం విజయవాడలోని తాడేపల్లిగూడెం క్యాంపు కార్యాలయంలో మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలసినట్లు ఆలూరు సాంబశివరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆలూరు సాంబశివరెడ్డి మాట్లాడుతూ... సింగనమల నియోజకవర్గం ప్రస్తుత తాజా రాజకీయ పరిస్థితులపై, వివిధ పలు అంశాలపై చర్చించడం జరిగిందన్నారు. ఏదిఏమైనను పార్టీని నమ్ముకున్నవారికి ఇలాంటి పరిస్థితులలో మనోధైర్యం నింపడంతోపాటు అన్నివిధాలుగా అండగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని అందుకు పార్టీ శ్రేణులు అందరు కలసి,సమన్వయతో సమిష్టిగా ప్రజా సేవకు సిద్ధంకావాలని జగనన్న తమకు పలుసూచనలు, సలహాలు ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

# డీఎంహెచ్‌వో ఆకస్మిక తనిఖీ



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : యల్లనూరు మండలం తిమ్మంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను డీహెంహెచ్‌వో డా.ఈబి దేవి బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె ఆరోగ్య కేంద్రంలో రికార్డులను పరిశీలించారు. ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను వైద్యురాలిని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలకు, మహిళలకు అందించే వైద్య సేవల్లో నిర్లక్ష్యం వహించవద్దని వైద్యులకు, సిబ్బందికి డీఎంహెచ్‌వో ఈబి దేవి తెలియజేశారు. అనంతరం డీహెంహెచ్‌వో గొడ్డుమర్రి గ్రామంలో హెల్త్ క్లీనిక్‌ను పరిశీలించి వైద్య సేవలను ఆరా తీశారు. గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసి వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ శిలాఫలకాన్ని కూడా ఆమె పరిశీలించారు. కాగా యల్లనూరు పోలీసు స్టేషన్‌లో గొడ్డుమర్రి ఎంఎల్‌హెచ్‌పీ సౌజన్య శిలాఫలకం ధ్వంసం పై ఫిర్యాదు చేశారు.



# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

కదిరి, మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ జాతీయ మాజీ అధ్యక్షులు, ఎంపీ రాహుల్ గాంధీ 54వ జన్మదిన వేడు కలను బుధవారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కే.ఎస్. శానవాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలలో భాగంగా కేక్ ని కట్ చేసి నాయ కులకు, కార్యకర్తలకు పంచిపెట్టారు. కె.ఎస్. షాన్వాజ్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన లోక్సభ ఎన్నికల్లో రాహుల్ గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ దేశంలో విపరీతంగా పుంజుకుందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీని ప్రజల ఆదరించారని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే విజయం అని వివరించారు. ఈ చరిష్మా అంతా రాహుల్ గాంధీకి దక్కిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కదిరప్ప, మైనారిటి కదిరి ఇంచార్జి అల్లబకష్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు ఉపేంద్ర,జైనుల్ల , జబీబుల్లా, కదిరి మండలం కన్వినర్ నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ ఉపముఖ్యమంత్రి బాధ్యతలు స్వీకరణ

## – లేపాక్షిలో ఎన్డీఏ కూటమి నాయకులు సంబరాలు



లేపాక్షి మేజర్ న్యూస్:– పవన్ కళ్యాణ్ ఉపముఖ్యమంత్రి గా పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా బుధవారం మండల కేంద్రమైన లేపాక్షి లో జనసేన మండల కన్వీనర్ బాలాజీ,నాయకులు లోకేష్ ఆధ్వర్యంలో ఎన్డీఏ కూటమి నాయకులు సంబరాలు జరుపుకున్నారు. అదేవిధంగా కేక్ కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు పంచి పెట్టారు .అనంతరం డాక్టర్ బి అర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్డీయే కూటమి అధికారం లోకి రావడం చాలా సతోసకరం అదేవిధంగా పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రి తో పాటు రాష్ట్రం లో మంత్రిగా బాధ్యతలు చేపట్టడం చాలా సంతోషకరమని వారు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకుడు మల్లికార్జున, చిలమత్తూరు మండల ఉపాధ్యక్షుడు అంజి, సురేష్, మనోజ్, మైదుగోళం శివ ,రవి, గోపి నరేష్ , మూర్తి, తెలుగుదేశం నాయకులు కొండూరు ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# పంట కోతకు నూతన యంత్రం

**-ఒక లీటర్ డీజిల్‌తో ఒక ఎకరా పంట కోత చేయవచ్చు...**
**- రైతు కృష్ణాపురం రియాజ్ అహ్మద్**




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** దేశంలో నేడు వ్యవసాయం అనేది చాలా కష్టతరంతో కూడుకున్న పని. ఇటువంటి వ్యవసాయ పనులను అవలీలగా కష్టమును లెక్కచేయకుండా, వ్యవసాయంలో కుటుంబంతో సహా దిగి, తమవంతుగా దేశానికి ఆహారాన్ని అందిస్తున్నారు. ఈ వ్యవసాయాన్ని దృష్టిలో ఉంచుకొని కొంతమంది ఇంజనీరింగ్ చేసిన మేధావులు వ్యవసాయాన్ని మరింత తక్కువ ఖర్చుతో ఎక్కువ పనులు చేసేందుకు నూతన టెక్నాలజీలతో పలు యంత్రాలను తయారు చేస్తున్నారు. ఇందులో భాగంగానే జైపూర్ నుండి పంట కోత నూతన యంత్రాన్ని శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణానికి చెందిన రైతు కృష్ణాపురం రియాజ్ అహ్మద్ ఆన్లైన్ ద్వారా రూ.1,30,000కు కొనుగోలు చేశారు. ఆ నూతన యంత్రం గురించి ఆర్‌బిడి – పవర్ రిపేర్ అనే కంపెనీ ద్వారా పలు ఉపయోగాలు ఉంటాయన్న ఉద్దేశంతో రైతు కొనుగోలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా రైతు మాట్లాడుతూ పొలములో పంట వేసిన మొక్కజొన్న, రాగి, మడి, వరి, సప్ప, నూగులు, గోధుమ, గడ్డి తదితర పంటలను అతి సులభంగా ఆ యంత్రమే కట్ చేస్తుందని తెలిపారు. దీనివల్ల కేవలం ఒక ఎకరాకు, ఒక గంటలో, ఒక లీటర్ డీజిల్ తో ఈ పంట కోత సులభంగా చేయవచ్చునని, ఒకే ఒక వ్యక్తితో పనిచేసుకునే అవకాశం ఉందని తెలిపారు. తాను యూట్యూబ్ ద్వారా ఈ నూతన యంత్రం యొక్క పని విధానాన్ని తెలుసుకొని, అవగాహన చేసుకుని తన పొలంలో పనులు మొదలుపెట్టడం జరిగిందని తెలిపారు. అదే ఒక ఎకరాలో గల వివిధ పంటలను తొలగించడానికి కూలీలకు దాదాపుగా 6000 రూపాయలు ఖర్చు అవుతుందని తెలిపారు. ఈ నూతన యంత్రం వల్ల కేవలం ఒక వ్యక్తి, ఒక లీటర్ డీజిల్ ఉంటే చాలు, పంట కోత పనులు ఎంతో సులభతరంగా చేసుకునే అవకాశం వచ్చిందని తెలిపారు. ఇటువంటి యంత్రాలను ప్రతి రైతు కొనుగోలు చేయాలని తెలిపారు. రైతులకు అవసరమయ్యే అనగా వ్యవసాయానికి సంబంధించినటువంటి పలు యంత్రాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం అర్హత గల రైతులకు సబ్సిడీ ద్వారా అందించగలిగితే రైతు అభివృద్ధి బాటలో నడవడంతో పాటు తన కుటుంబాన్ని పూర్తిగా పోషించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ నూతన యంత్రం పని విధానం పట్ల పలువురు రైతులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# రజకుల సమస్యలను పరిష్కరించండి

**- రజక సాధికార కమిటీ హిందూపూర్ పార్లమెంట్ కన్వీనర్ మాల్యవంతం నారాయణస్వామి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని రజకుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రజక సాధికార కమిటీ హిందూపూర్ పార్లమెంట్ కన్వీనర్ మాల్యవంతం నారాయణస్వామి ఆధ్వర్యంలో ధర్మవరం పట్టణ రజకులు కలిసి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కమతం కాటమయ్యకు, ధర్మవరం పట్టణ అధ్యక్షులు పరిసే సుధాకర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పట్టణంలో రజకుల సమస్యలు ప్రభుత్వాలు మారిన సమస్యలు పరిష్కారం కావడం లేదని తెలిపారు. అదేవిధంగా రజకులకు దోబీ ఘాట్లు, ఉచిత విద్యుత్తు, కమ్యూనిటీ హాల్ అందేలా చర్యలు తీసుకోవాలని వారు తెలిపారు. అనంతరం కమతం కాటమయ్య పరిసే సుధాకర్లు మాట్లాడుతూ మీ సమస్యలను ఎమ్మెల్యే, ఆరోగ్య శాఖామంత్రి, ధర్మవరం ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు సమస్యను విన్నవించి పరిష్కారం అయ్యేలా కచ్చితంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం ఇరువురున్ని శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బద్దలాపురం నరసింహులు, మస్తానప్ప, రామాంజనేయులు, ముత్యాలప్ప, మూర్తి, సాకే రమేష్ రాధాకృష్ణ, మాల్యవంతం వెంకటేష్, మురళి, రాజు, సీనప్ప, నాగరాజు, వెంకటేశులు, గణేష్, బాలాజీ, భాస్కర, ఆక్కులప్ప, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల అభ్యున్నతికి విన్సెంట్ ఫెర్రర్ విశేష కృషి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** జీవితకాలం పేద ప్రజల అభ్యున్నతికై సేవలందించిన ఫాదర్ విన్సెంట్ పెర్రర్ ఆశయాలు కొనసాగిస్తామని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ దాస్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పెర్రర్ స్పెయిన్ దేశంలో జన్మించి కరువు జిల్లాలో అడుగుపెట్టి అనేక అభివృద్ధి, చైతన్య కార్యక్రమాలు చేశారని పేద ప్రజలు పెర్రర్ ఎప్పటికీ మర్చిపోలేరన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ఎస్సీ,ఎస్టీలకు విద్య, వైద్యం,ఇల్లు, స్వయం ఉపాధి రంగాలు కల్పించి ఆదుకున్నారన్నారు.ఆర్డిటి సంస్థ అనంతపురం జిల్లాలో అడుగుపెట్టకుంటే దళిత,గిరిజనుల బతుకులు అంధకారంలో నలిగిపోయమన్నారు. కాలిబాటన జిల్లా నలుమూలలా తిరిగి కుల వివక్షత,పేదరికం,వెనకబాటుతనంపై అవగాహన పరుచుకొని సమూల మార్పు కోసం కృషి చేస్తూ ఎస్సీఎస్టీల బతుకుల్లో వెలుగు రేఖ అయ్యారన్నారు.సేవకు మారు పేరు ఫాదర్ విన్సెంట్ పెర్రరని కొనియాడారు.కార్యక్రమంలో అమర్ , సీఎం నరసింహులు , కదిరప్ప , ఓబుల పతి , రామకృష్ణ , రాము , సుంకన్న , ఏర్రి స్వామి , సప్లయర్ శివ , రాయుడు , మున్న , నరసింహులు , రామంజీ, నిషార్ , బాలా నారాయణ , నాగేంద్ర , నాగన్న తదితరులు పాల్గొన్నారు.

# బేల్దారి సల్మాన్ ఖాన్ ఆత్మహత్యాయత్నం



**ధర్మవరం మేజర్ న్యూస్** కుటుంబసమస్యలతో ఓ బేల్దారి ఆత్మహత్యాయత్నంకు పాల్పడిన సంఘటన బుధవారం పట్టణంలోని ఇందిరమ్మకాలనీలో చోటు చేసుకుం ది.టూటౌన్ పోలీసులుతెలిపిన వివరాల మేరకు...ఇందిరమ్మకాలనీకిచెందిన సల్మాన్ఖాన్ బేల్దారిపనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ క్రమంలో సల్మానాఖాన్ తన భార్య అభియాతో కుటుంబసమస్యలతో ఒకరికొకరు వాదులాడుకున్నారు. దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన సల్మాన్ఖాన్ ఇంటిలోనేచ సూపర్ వాస్మోల్ తాగి ఆత్మహత్యాయత్నంకు పాల్పడ్డాడు. గమనించిన కుటుం బసభ్యులు సల్మాన్ ఖాన్ను స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ ప్రథమచికిత్సల అనంతరం మెరుగైన వైద్యం కోసం అనంతపురం ఆస్పత్రికి తరలించారు.పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం



**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్** ఉప ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ పదవి బాధ్యతలు తీసుకున్న సందర్భంగా కూటమి నాయకులు ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. బుధవారం పట్టణంలోని హనుమాన్ సర్కిల్ లో జనసేన పార్టీ నాయకులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో టిడిపి, బిజెపి, కూటమి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు బొగ్గరం శ్రీనివాసులు మాట్లాడుతూ జగన్ అరాచక పాలన అంతమొందించడానికి పవన్ కళ్యాణ్ చేసిన కృషి ఎంతో ఉందన్నారు. నియంత పాలనకు చెమర గీతం పాడటంలో పవన్ కళ్యాణ్ పాత్ర కీలకమన్నారు. ఉప ముఖ్యమంత్రిగా, తనకు కేటాయించిన శాఖల ద్వారా ప్రజల మన్నన పొందుతారని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చింతా దామోదర్, షామీర్, శ్రీనివాసులు, శేషు, రామంజి, జనసేన నాయకులు బొగ్గరం శ్రీనివాసులు, రాము, మారుతి, రవి, బిజెపి నాయకులు బాలగంగాధర్, రామాంజనేయులు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫాదర్ పెర్రర్ ఆశయాలను కొనసాగిస్తాం

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** జీవితకాలం పేద ప్రజల అభ్యున్నతకై సేవలందించిన ఫాదర్ విన్సెంట్ పెర్రర్ ఆశయాలు కొనసాగిస్తామని ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకేరి పేర్కొన్నారు.బుధవారం ఫాదర్ విన్సెంట్ పెర్రర్ 15వ వర్ధంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందున్న అయన విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సాకే హరి మాట్లాడుతూ..పెర్రర్ స్పెయిన్ దేశంలో జన్మించి కరువు జిల్లాలో అడుగుపెట్టి అనేక అభివృద్ధి, చైతన్య కార్యక్రమాలు చేశారని పేద ప్రజలు పెర్రర్ ఎప్పటికీ మర్చిపోలేరన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ఎస్సీ,ఎస్టీలకు విద్య, వైద్యం,ఇల్లు, స్వయం ఉపాధి రంగాలు కల్పించి ఆదుకున్నారన్నారు.ఆర్డిటి సంస్థ అనంతపురం జిల్లాలో అడుగుపెట్టకుంటే దళిత,గిరిజనుల బతుకులు అంధకారంలో నలిగిపోయమన్నారు. కాలిబాటన జిల్లా నలుమూలలా తిరిగి కుల వివక్షత,పేదరికం,వెనకబాటుతనంపై అవగాహన పరుచుకొని సమూల మార్పు కోసం కృషి చేస్తూ ఎస్సీఎస్టీల బతుకుల్లో వెలుగు రేఖ అయ్యారన్నారు.సేవకు మారు పేరు ఫాదర్ విన్సెంట్ పెర్రరని కొనియాడారు.కార్యక్రమంలో జేఏసీ నాయకులు శివన్న.మారెప్ప.రామకృష్ణ. ఈశ్వరయ్య.గణేషు.ఓబులేసు.రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.



# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె



**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** మండలం లోని చౌడంపల్లికి చెందిన వెంకటేష్ కుమార్తె ప్రమీల అనుమా నాస్పద స్థితిలో మృతి చెందగా, వారి కుటుం బ సభ్యులను బుధవారం పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పరామర్శించారు. ప్రమీల మృతి చాలా బాధ కరమని, మనో ధైర్యంగా ఉండవలసిం దిగా కుటుంబ సభ్యు లకు సూచించారు. ఆర్థిక సాయం అందిం చి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనం తరం బలిజపల్లి గ్రామా నికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు బికిలి అక్కులప్ప అనా రోగ్య కారణంగా మృతి చెందడంతో వారి ఇంటి దగ్గరికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామ ర్శించి ఆర్థిక సాయం అందించారు. తంగేడు కుంట గ్రామంలో కొన్ని రోజుల క్రితం అనారో గ్య కారణంగా మృతి చెందిన తలారి సుధా కర్ కుటుంబ సభ్యు లను పరామర్శించి ఆర్థిక సాయం అందిం చారు. ఈ కార్యక్రమం లో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అధిక ధరలకు పుస్తకాలు విక్రయిస్తున్న పాఠశాలలను సీజ్ చేయాలి

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అధిక ధరలకు పుస్తకాలను విక్రయిస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలను సీజ్ చేయాలని పీడీఎస్‌యూ, పీఎస్‌యూ, ఐసా ఆధ్వర్యంలో బుధవారం నగరంలోని టవర్‌క్లాక్ వద్ద ఉన్న శ్రీచైతన్య పాఠశాల వద్ద ధర్నా నిర్వహించారు. పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి జి వీరేంద్ర ప్రసాద్ , పిడిఎస్యు జిల్లా కోశాధికారి బండారు శంకర్, పిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు నరేంద్ర, ఐసా విద్యార్థి సంఘం నాయకులు బాలకృష్ణ మాట్లాడుతూ శ్రీచైతన్య పాఠశాల రూములో పెట్టిన పాఠ్యపుస్తకాలను రూ.10,000 ,నుండి రూ.15,000 విక్రయిస్తున్నారని డిప్యూటీ డిఈవోకు ఫోన్ చేసి ఫిర్యాదు చేశారు. ఆయన వెంటనే అక్కడికి పుస్తకాల గదులను పరిశీలించి సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు బాలు, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## జులై 1న హైదరాబాదులో గిరిజన సమ్మేళనం

**- కైలాస్ నాయక్ రాష్ట్ర ఎల్‌హెచ్‌పిఎస్ అధ్యక్షులు**



పుట్టపర్ రూరల్ మేజర్ న్యూస్ : లంబాడి హక్కుల పోరాట సమితి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హైదరాబాదులో జూన్ 1న పెద్ద ఎత్తున సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు ఆ సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్. కైలాస్ నాయక్ తెలిపారు. బుధవారం ప్రశాంతి గ్రామ్ లో ఆ సమితి కార్యాలయంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు రవి నాయక్ అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్ హెచ్ పి ఎస్ ఏర్పడి 27 ఏళ్లు పూర్తి అవుతున్న సందర్భంగా జాతీయ గోర్ బంజారా సమ్మేళనం హైదరాబాదులో నిర్వహిస్తున్నామన్నారు. ఉమ్మడి ఏపీలో లంబాడి హక్కుల కోసం ఎన్నో ఉద్యమాలు చేశామన్నారు. జనాభా ప్రాతిపదికన రాజకీయ ప్రాధాన్యతతో పాటు గిరిజనుల కోసం రావాల్సిన నిధులు గిరిజనులకే చెందాలన్న డిమాండ్లతో ఈ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మా తండాలో మా రాజ్యం, ఎంతమంది ఉన్నామో అంత వాటా నినాదంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైదరాబాదులో నిర్వహించే ఈ సమ్మేళనానికి పెద్ద ఎత్తున గిరిజనులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి నాగరాజు నాయక్, జిల్లా అధ్యక్షుడు విజయ్ కుమార్ నాయక్, నాయకులు శంకర్ నాయక్, శివశంకర్ నాయక్, రంగనాథ నాయక్, గణేష్ నాయక్, శ్రీనివాస్ నాయక్, విశ్వనాధ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## తమ చేత బలవంతంగా రాజీనామా చేయించారని ఎమ్మెల్యే గుమ్మనూరుకు మాజీ వాలంటీర్ల వినతిపత్రం..

గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : తమను ఎన్నికల సమయంలో కార్యకర్తల్లా ఉపయోగించుకొని రాజీనామా చేయించి మాజీ ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి మోసం చేశారని న్యాయం కోసం గుమ్మనూరు నారాయణ స్వామిని బుధవారం మాజీ వాలంటీర్లు వినతిపత్రం అందజేసి వేడుకోవడం జరిగింది. నియోజకవర్గ శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామిని గుంతకల్లు పట్టణ పలు వార్డు మాజీ వాలంటీర్లు కలిసి మాట్లాడటం జరిగింది. మాజీ ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి వాలంటీర్ల చేత రాజీనామా చేయించి వారి విధులకు వ్యతిరేకంగా ఎన్నికల కోసం వాడుకొని తరువాత వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ఆశ చూపించి వారి విధులకు విరుద్ధంగా పని చేయించుకొని మోసం చేశారని, వారి విధులను తిరిగి తెప్పించి వారికి న్యాయం చేయాలని వేడుకోవడం జరిగింది. ఈ సందర్భంగా శాసనసభ్యులు గుమ్మనూరు జయరాంకు వినతిపత్రం ద్వారా తెలియజేసి ఈ విషయం సీఎం నారా చంద్రబాబు నాయుడు వరకు తీసుకువెళ్లాలని గుమ్మనూరు నారాయణ స్వామి ద్వారా కోరడం జరిగింది.



## నూతన మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన అధ్యాపకుల సంఘం..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రభుత్వ కళాశాలల అధ్యాపకుల సంఘం నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కళాశాలలోని పలు అంశాలను చర్చించడం జరిగింది. కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురం జిల్లా అధ్యక్షుడు డా.జయప్ప కురుబ, కార్యదర్శి డా. శ్రీధర్ కోనంకి, రాష్ట్రీయ సైక్షిక్ మహాసంగ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగినేని రంగనాథం కళాశాలల అధ్యాపకుల సంఘ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి డా.గుత్తా రాజశేఖర్ పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై ప్రజల్లో అవగాహన పెంచాలి

**- వైద్యాధికారి డాక్టర్ సర్దార్ వలి**



ఉరవకొండ, మేజర్ న్యూస్ : గ్రామ ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన పెంచాల్సిన బాధ్యత వైద్య ఆరోగ్య సిబ్బంది దేనని వైద్యాధికారి డాక్టర్ సర్దార్ వలి తెలిపారు. బుధవారం నియోజకవర్గ పరిధిలోని వజ్రకరూరు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య ఆరోగ్య సిబ్బందికి మలేరియా వ్యతిరేక మాసోత్సవ అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వజ్రకరూరు సర్పంచ్ మోనాలిసా, ఉరవకొండ డివిజన్ మలేరియా సబ్ యూనిట్ అధికారి బత్తుల కోదండరామిరెడ్డి ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు. సర్పంచ్ మోనాలిసా మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య ఆరోగ్య సిబ్బంది ప్రతి ఇంటిని సందర్శించి వారిలో దోమల నియంత్రణపై అవగాహన పెంచాలన్నారు. జ్వర సర్వే చేయడం కాకుండా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. మలేరియా సబ్ యూనిట్ అధికారి బత్తుల కోదండరామిరెడ్డి మాట్లాడుతూ దోమలు ప్రజారోగ్యానికి ప్రధాన శత్రువులని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకొని దోమల వలన వచ్చే వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించడం శ్రేయస్కరమన్నారు. ఎం పి హెచ్ ఈ ఓ పి. గురు ప్రసాద్, ఆరోగ్య విద్య బోధకులు జె. సత్యనారాయణ మాట్లాడుతూ జూన్ ఒకటో తేదీ నుంచి 30వ తేదీ వరకు మండలంలోని ప్రతి గ్రామంలో పర్యటిస్తూ జాతీయ కీటక జనిత రోగ నియంత్రణ కార్యక్రమము గురించి విద్యార్థులకు, ప్రజలకు విస్తృత అవగాహన కల్పిస్తున్నట్లు గుర్తు చేశారు. ఇందులో భాగంగా కొనకొండ్ల మహాత్మ జ్యోతిభా పూలే ఏపీ బీసీ గురుకుల విద్యాలయం లో ప్రిన్సిపల్ కే. జె జనార్ధన్ అధ్యక్షతన విద్యార్థులకు మలేరియా, డెంగ్యూ , ఫైలేరియా లాంటి విష జ్వరాలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. దోమల నివారణకు పాటించాల్సిన చర్యల పట్ల దిశా, నిర్దేశం చేశారు. డాక్టర్ సర్దార్ వలి ఆధ్వర్యంలో వజ్రకరూరులో పెద్ద ఎత్తున మలేరియా నియంత్రణ మాసోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్లు బి. నాగ శంకర్, ఎం. సుశీలమ్మ, ల్యాబ్ టెక్నీషియన్ లలితమ్మ, స్టాఫ్ నర్స్ సుజాత, దివ్య, హెల్త్ అసిస్టెంట్ ఆర్. రమేష్ బాబు, ఏఎన్ఎం సుకన్య, ఎఫ్ ఎన్ ఓ అనిత, అంగన్వాడి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## దోమల వ్యాప్తికి నిలయాలు... మురికి నీటి నిల్వ ప్రాంతాలు

**- మోపిడి, చిన్న ముష్టూర్ గ్రామాల్లో కీటక జనిత వ్యాధులపై అవగాహన**



ఉరవకొండ, మేజర్ న్యూస్ : గ్రామాల్లో మురికి నీటి నిల్వల ప్రాంతాలే దోమల వ్యాప్తికి నిలయాలని, గ్రామంలో ప్రతి ఒక్కరు తమ ఇళ్లతో పాటు పరిసర ప్రాంతాలను మురికి నీటి నిల్వలు లేకుండా పరిశుభ్రత పాటించాలని సిహెచ్ఓ నాగ రంగయ్య, ఆరోగ్య విద్యా బోధకులు ఎస్. ఎండి షఫీ తెలిపారు. రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్ నాయక్ ఆదేశాల మేరకు బుధవారం ఆరోగ్య కేంద్రం పరిధిలోని మోపిడి, చిన్న ముష్టూర్ గ్రామాల్లో ఆరోగ్య సిబ్బంది కీటక జనత వ్యాధులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామాల్లో మలేరియా, డెంగ్యూ, ఫైలేరియా, చికెన్ గునియా లాంటి వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దోమకాటు వలన డెంగ్యూ, మలేరియా, చికెన్ గునియా లాంటి వ్యాధులు సోకుతాయని తెలిపారు. దోమలు నీటి నిల్వలు ఉన్న ప్రాంతాల్లో అభివృద్ధి చెందుతాయని, ఇంటి పరిసర ప్రాంతాల్లో నీటి నిల్వలు లేకుండా అవసరమైన జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. నీటి నిల్వలు ఉన్న బిందెలు, డ్రమ్ములు, బానల పై మూతలు వాడాలని సూచించారు. దోమ పుట్టకుండా, కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. దోమల నియంత్రణకు దోమతెరలు వాడటం, మస్కిటో కాయిల్స్ వినియోగం, సాయంత్రం వేపాకు వేయడం లాంటి చర్యలు శ్రేయస్కారమన్నారు. చలి పెట్టడం, జ్వరం రావడం, చెమటలు పట్టి జ్వరం వదలడం మలేరియా జ్వర లక్షణాలుగా గుర్తించాలన్నారు. ఇలాంటి లక్షణాలు ఉన్నవారు వైద్యులను సంప్రదించి తగిన చికిత్స తీసుకోవాలని చెప్పారు. గ్రామాల్లో కీటక జనిత వ్యాధుల నియంత్రణ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శేఖర్, సి ఓ భగవాన్ దాస్, ఏఎన్ఎం అనూష, ఆరోగ్య కార్యకర్త రాఘవేంద్ర, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్సైని కలిసిన మండల టిడిపి కన్వీనర్

డి. హిరేహల్, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఎస్సై గురు ప్రసాద్ రెడ్డిని మండల టిడిపి కన్వీనర్ హనుమంతరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి ఆప్యాయంగా పలకరించారు. అనంతరం మండల టిడిపి కార్యకర్తలను, నాయకులను ఎస్సైకు పరిచయం చేయించారు. అనంతరం మా కార్యకర్తలకు ఏ సమస్య పైన వచ్చిన సహకరించవలసిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మొండి మల్లికార్జున, జాజురక్కల్ గోవిందరెడ్డి, కల్యం తిప్పేస్వామి, దొడనగౌడ మరిస్వామి, నాగరాజు, దేవేంద్ర, వసగుడ్డం వన్నూరు స్వామి, చంద్ర, అంబన్న, బసవ, తిమ్మారెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





పుస్తకాల గదిని పరిశీలిస్తున్న డిప్యూటీ డిఇఓ శ్రీనివాసరావు

# అనంత ఆల్ఫ్స్ ఇంటర్నేషనల్ స్కూల్‌పై చర్యలు తీసుకోవాలి..

**– పాఠశాల పేరుతో ముద్రించిన పుస్తకాలు విక్రయిస్తున్న విద్యాసంస్థ..**

**– పుస్తకాల గదిని సీజ్ చేసిన డిప్యూటీ డిఇఓ శ్రీనివాసరావు...**

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : విద్యను వ్యాపారంలా చేసి లక్షలాది రూపాయల ఫీజులను వసూలు చేస్తున్న అనంత ఆల్ఫ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ పై అనంత విద్యాశాఖ అధికారులు తక్షణమే కట్టిన చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కుల్లాయి స్వామి, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరేష్ యనమల డిమాండ్ చేశారు. బుధవారం స్కూల్ ప్రాంగణంలో ఆందోళన నిర్వహించారు. పాఠశాల పేరుతో ముద్రించిన పుస్తకాలు ఉన్న గదిని డిప్యూటీ డిఇఓ శ్రీనివాసరావు సందర్శించి సీజ్ చేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రమణయ్య జిల్లా కోశాధికారి హనుమంతు నగర అధ్యక్ష కార్యదర్శులు మంజునాథ్ ఉమా మహేష్ జిల్లా ఉపాధ్యక్షులు వంశీ నగర నాయకులు హరికృష్ణ హర్ష ఆనంద్ సమీర్ విశ్వ వంశీ మధు కార్తిక్ పవన్ తరుణ్ అరుణ్ ఈశ్వనాథ్ ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు ఓబులేష్ నాయకులు ఉమేష్ సురేష్ గిరి తదితరులు పాల్గొన్నారు.